కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 5, జనవరి 2025 16 పేజీలు


## అంధులు దృఢ సంకల్పంతో ముందుకు సాగాలి



9లో.. కలెక్టర్ పమేలా సత్పతి

# ప్రైవేట్ ఆసుపత్రుల నిబంధనలు గాలికి



2లో..

- పట్టించుకోని వైద్యాధికారులు
- పుట్టగొడుగుల్లా ఆస్పత్రులు
- చిన్న చిన్న అద్దె భవనాల్లో ప్రైవేట్ హాస్పిటళ్లు
- నిబంధనలు బేఖాతర్
- కాంపౌండర్లకు సిబ్బందికి అధిక పని భారం
- ప్రభుత్వ నిబంధన ప్రకారం అందని వేతనాలు
- రోగులనుంచి ఇష్టానుసారంగా డబ్బుల వసూళ్లు

**జగిత్యాల బ్యూరో, ప్రభాత వార్త:** నూతన ఆస్పత్రులు ఏర్పాటు చేయడంతో పాటు పాత ఆస్పత్రులు మేనేజ్మెంట్ మారడం ఇతరులు కొనుగోలు చేయడం ఎలాంటి ప్రభుత్వం నిబంధనలు పాటించకుండానే ఆసుపత్రులు నిర్వహించడంతో పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చూసి చూడనట్టు వివరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు జిల్లాలో వైద్యం వ్యాపారంగా మారు చందని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. చిన్న చిన్న గల్లీలలో ఎక్కడబడితే అక్కడ ఆస్పత్రులు ఏర్పాటు చేస్తున్నా వైద్యశాఖ పట్టించు కోవడం లేదు. అత్యవసరమైనప్పుడు ప్రమాదాలు జరిగినప్పుడు ఫైర్ ఇంజన్ వెళ్ళలేని చిన్న చిన్న సందులలో కూడా ఆస్పత్రులు ఏర్పాటు చేయడం అంబులెన్సులు వెళ్లిన హాస్పిటల్ ముందు పేషెంట్‌ను తరలించడానికి పెట్టినప్పటికీ ఇంకో వాహనం వెళ్లకుండా చిన్నచిన్న రోడ్లలో ఆస్పత్రులు ఏర్పాటు చేయడంతో రోగులతో పాటు ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

2లో..



# ఆరు గ్యారంటీల్లో అర గ్యారంటీ మాత్రమే అమలు..

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు గడుస్తున్న ఆరు గ్యారంటీలలో అర గ్యారంటీ మాత్రమే అమలయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. శనివారం సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో కెటిఆర్ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కెటిఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కెటిఆర్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు తులం బంగారం, రుణమాఫీ, రైతుభరోసా, ఆరు గ్యారంటీల్లో కేవలం ఉచిత బస్సు ప్రయాణం మాత్రమే అమలు చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాకా రైతుబంధు కింద రూపాయి కూడ రైతులకు ఇవ్వలేదని మనం అపుడు దాచిన పైసలను దాచిదాచి రేవంత్ రెడ్డి ఇచ్చాడని తెలిపారు.

- రైతుల ఖాతాల్లో 80 వేల కోట్లు జమ చేసిన ఘనత కెసిఆర్‌దే
- రుణమాఫీ పూర్తిగా చేస్తే రాజకీయ సన్యాసం స్వీకరిస్తానని సవాల్ చేశా
- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగురవేయాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు

2లో..



# రోడ్డు భద్రతా వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

- రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు
- రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- రోడ్డు భద్రతా ప్రమాణాల అవగాహనపై కలెక్టర్లతో విసి ద్వారా సమీక్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :** ప్రతీ ఒక్కరికి రోడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రతా వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల వాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్‌తో కలిసి రోడ్డు భద్రతా వారోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహ ఇంచారు.



# ఆరోగ్యంగా ఉంటేనే సమర్థవంతంగా విధులు నిర్వహిస్తాం

- నిత్యం యోగా సాధనతో ఆరోగ్యంపై పట్టుసాధించవచ్చు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

నిరంతరం విధులు నిర్వహించే పోలీసులు నిత్యం యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టుసాధిం చవచ్చని, నిత్యజీవితంలో యోగ ఒక అలవాటుగా మార్చు కోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ అధికారులకు,సిబ్బందికి పిలుపు నిచ్చారు. శనివారం రోజున ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయంలో యోగా కార్యాక్రమాన్ని నిర్వహించి యోగా నిపుణులచే పోలీస్ అధికారులకు,సిబ్బందికి యోగాలో శిక్షణనిచ్చారు.

16లో..

## ఆరు గ్యారంటీల్లో అర గ్యారంటీ మాత్రమే అమలు

మొదటి పేజి తరువాయి..

అసెంబ్లీలో రెండు లక్షల రుణమాఫీ చేసినామని చెప్పిన సిఎం రేవంత్ రెడ్డి ఒక్క గ్రామంలో ఐనా పూర్తిగా రుణమాఫీ జరిగినట్లు చూపిస్తే రాజకీయ సన్యాసం స్వీకరిస్తానని సవాల్ చేసినా స్పందన లేకుండ పోయిందని మండిపడ్డారు. సర్వశిక్షా అభియాన్ టీచర్లను చాయి తాగేలోపల వారి బాదలు తీరుస్తానని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి మర్చిపోయాడని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంకా ఒక్క రూపాయి రైతుబందు ఇవ్వలేదని రైతు ప్రమాణ హామీ పత్రం ఇస్తేనే రైతుబందు ఇస్తామని అంటున్నారని కెసిఆర్ ఉన్నపుడు రైతుల ఖాతాల్లో 80 వేల కోట్ల రూపాయలను జమ చేయడం జరిగిందని తెలిపారు. ప్రజా పాలన కోసం కోటికి పైగా దరఖాస్తులు తీసుకుని టైంపాస్ చేస్తున్నారని, 22 లక్షల మందికి కౌలు రైతులకు రైతు బంద్ ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, రాష్ట్రంలోని రైతుకు ఎకరాకు 17,500 రూపాయలు రేవంత్ రెడ్డి బాకి ఉన్నాడని కెటిఆర్ ఆరోపించారు. ఆరు గ్యారంటీల అమలు చేయని సిఎం రేవంత్ రెడ్డి కటింగ్ మాస్టర్ లాగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్ వల్లనే రాజన్న సిరిసిల్ల జిల్లాకు కాళేశ్వరం నీరు వచ్చిందని, భూకంపం వచ్చినా ప్రాజెక్ట్ కుంగలేదని ఎలాగైనా కూలగొట్టి కెసిఆర్‌కు చెడ్డపేరు తేవాలనే కుట్రలు చేస్తున్నారని కెటిఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టే కేసులకు భయపడకుండ పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు కెటిఆర్ పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్తకు లీగల్ సెల్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గత ఎన్నికల్లో చిన్నచిన్న పొరపాట్లతో ఓడిపోవడం జరిగిందని ప్రస్తుతం అలాంటి తప్పులు చేయవద్దని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో రెండు పార్టీల ఎంపీలు గెలిచినా రాష్ట్రానికి ఏమీ సాదించలేరని విమర్శించారు. గత ఏడాది నుంచి చాల దెబ్బతిన్నామని మన పోరాటంతో రెవంత్ రెడ్డికి కంటిమీద కునుకు లేకుండ చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత లక్ష 37 వేల కోట్ల అప్పులు చేశారని గతంలో కెసిఆర్ అప్పు చేసి ప్రాజెక్టులు, గురుకులాలు, కలెక్టర్ కార్యాలయాలు నిర్మించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పుతో ఒక్క ఇటుక కూడ కట్టలేదని విమర్శించారు. ఊసరవెల్లిలా రంగులు మార్చుతూ రేవంత్ రెడ్డి కోట్లకు కోట్లు డిల్లీకి పంపుతన్నాడని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రం ఎటిఎంలా మారిందన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయడం లేదని తనపై మాత్రం ఆరు కేసులు పెట్టి జైల్లో వేయాలని చూస్తున్నాడని మండిపడ్డారు. రైతుల తరపున ప్రజా క్షేత్రంలో మనం పోరాటం చేయాలని కోరారు. ఇప్పటికే రెండు నెలల పించన్ రేవంత్ ప్రభుత్వం ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించాలని చెప్పారు. ఎన్ని ఇబ్బందులకు గురైనా రాసిపెట్టుకోవాలని మన ప్రభుత్వం వచ్చినాకా వడ్డీతో సహ చెల్లిస్తామని తెలిపారు. త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండాను ఎగురవేయాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎంపి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్‌రెడ్డి, కోరుకుంటి చందర్, పుట్ట మదు, కొప్పుల ఈశ్వర్, నాయకులు చల్మెడ లక్ష్మీనరసింహారావు, నాయకులు కొండూరి రవీందర్ రావు, జిల్లా అద్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అద్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆస్పత్రుల నిబంధనాలు గాలికి

మొదటి పేజి తరువాయి..

జిల్లాలో సుమారు 3 ఆసుపత్రిలో ఉన్నప్పటికీ జగిత్యాల జిల్లా కేంద్రంలో 170 నుంచి 180 ఆస్పత్రులు ఉన్నాయి . కానీ కనీస నిబంధనలు పాటించడం లేదనే ఆరోపణలున్నాయి. దీంతో రోగులకు సరై నవైద్యం అందడం లేదని, డబ్బులు మాత్రం ఇష్టాను సారంగా వసూలు చేస్తున్నారని బాధితులు వాపోతు న్నారు. జిల్లా వైద్యశాఖ అధికారులు మాత్రం కనీసం నిబంధనలు పాటించని ఆస్పత్రులపై చర్యలు తీసు కోవడం లేదు. జిల్లాలో ఇటీవల కొన్ని ప్రైవేటు ఆ స్పత్రులు చిన్న ఇరుకైన గదులను ఏర్పాటు చేసి వైద్యం అందిస్తున్నారు. మెట్లు లేకపోవడం, రోగులు పైకి వెళ్లేందుకు చిన్నచిన్న ర్యాంపులు సైతం లేని భ వనాల్లో సైతం వీటిని ఏర్పాటు చేస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగినా పట్టించుకునే నాథుడు లేడు. నిబంధనలు హుష్ కాక్ జిల్లా కేంద్రంలోని ఆస్పత్రుల్లో నిబంధనలు పాటిం చడం లేదన్న ఆరోపణలున్నాయి. నర్సింగ్ హోమ్ లు. ఐసీయూలు ఉంటే సరిపడా బెడ్లు సైతం ఉం డాలి. కానీ ఈ నిబంధనలు ఎవరూ పాటించకపో వడంతో పాటు ఫైర్‌స్ఫేఫ్టీ సైతం ఎవరూ పట్టించు కోవడం లేదు. ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే మంటలార్పేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు ఉం డాలి. ఆస్పత్రి భవనంపై నిర్ణీత సామర్థ్యం గల నీటి ట్యాంకులతో పాటు దానికి సంబంధించిన వాటర్ పైప్ లైన్, వార్డులు, గదులకు ఉండాలి. జిల్లాలో జంబి గద్దె ప్రాంతం అశోక్ నగర్ లో వెలిసిన ఆస్పత్రులు నిబంధన ఎక్కడా కనిపించడం లేదు. ఆస్పత్రి చుట్టూ అగ్నిమాపక యంత్రం తిరిగేలా అనువై నస్థలం ఉండాలి. ఆస్పత్రి ముందు అనేక వాహనాలు కార్లు పేషెంట్ వచ్చినప్పుడు అంబులెన్స్ నిలిపినప్పుడు అటువైపు వెళ్ళే ప్రయాణికులు వాహనదారులు వెళ్లలేక ట్రాఫిక్ జామ్ తో చాలాసేపు నిరీక్షించి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..ముఖ్యంగా నర్సింగ్ హోమ్లలో ప్రసవాలు జరుగుతుంటాయి. ఇందులో తప్పని సరిగా ఫైర్సేఫ్టీ ఉండాల్సి ఉంటుంది. కానీ ఇవేమీ పట్టకుండానే చిన్నచిన్న ఇరుకైన గదులను అద్దెకు తీసుకొని ఆస్పత్రులను ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి హాస్పిటల్లో మెట్లు విశాలంగా ఉండటంతో పాటు ర్యాంపులు సైతం ఉండాలి. రోగులను స్ట్రెచ్చర్లపై తీసుకెళ్లేందుకు వీలుగా ర్యాంపు లుండాలి. కానీ హాస్పిటల్ లో అలాంటి నిబంధనలు పాటించడం లేదు కనిపించని బోర్డులు ప్రతి ఆస్పత్రిలో వైద్యుల వివరాలు, వారి అర్హతలు ఇతర సిబ్బంది వివరాలు, ఎలాంటి వైద్యం అందు బాటులో ఉంది. ఫీజుల వివరాలు ఉండాలి. కానీ కొన్ని ఆస్పత్రుల్లో మాత్రమే ఇవి కనిపిస్తాయి. సిబ్బందికి వేతన చట్టం ప్రకారం వేతనాలు చెల్లిం చడం లేదనే ఆరోపణలున్నాయి. కొందరు వైద్యులు సిస్టర్స్ బాయ్స్ సిబ్బందిచే రాత్రి పగలు 24 గంటలు పనులు చేయించుకుంటున్నారు కానీ దానికి సరిపడ వేతనాలు ఇవ్వడం లేదని ఆవేదన చెందుతున్నారు దీనిపై వీరు కార్మికశాఖ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కానీ ఎక్కడా అది మచ్చుకైనా కనిపించడం లేదు. జనరేటర్లు ఎక్కడ.? కొందరు జనరేటర్లను ఏర్పాటు చేయడం లేదు. ఏర్పాటు చేసినా రోడ్లపైననే పెడుతున్నారు. ఈ ఆటోమెటిక్ జనరేటర్లు రోడ్లపై కాకుండా ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఆస్పత్రుల్లోనే ఏర్పాటు చేసు కునేలా ఉండాలి. కానీ ప్రతి ఆస్పత్రిలో రోడ్లపైనే ఈ జనరేటర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఓపెనింగ్లకు ప్రజాప్రతినిధులు ప్రారంభోత్స వాలకు ఎమ్మెల్యేలను. నిబంధన లప్రకారం ఆస్పత్రిని ఏర్పాటు చేసినప్పుడు అనుమతి తీసుకున్నారా, అన్ని నిబంధనలతో ఏర్పాటు చేశారా, వైద్యుల వివరాలు తెలుసుకున్న అనంతరం ప్రజాప్రతినిధులు ఓపెనింగ్ చేయాలి. కానీ ఇవన్నీ పట్టించుకోకుండానే ఆస్పత్రులను ఓపెనింగ్ చేస్తు న్నారు.. మంత్రులు, ఎమ్మెల్యేలు వచ్చి ఓపెన్ చేశారు. అనంతరం వైద్యశాఖ నుంచి ఆదేశాలు వచ్చిన అనంతరం అనుమతి తీసుకు న్నారు. తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి కొత్తగా ఆస్పత్రులు ఏర్పాటు చేసినప్పుడు సం బంధిత వైద్యుడు ఎవరు, ఏం ఆస్పత్రి చేస్తున్నారో దానికి తప్పనిసరిగా అను మతి తీసుకోవాలి. లేకపోతే. కఠిన చర్యలు తీసుకుంటాం. ఇతరులు ఆ స్పత్రులు ఏర్పాటు చేసినప్పుడు వైద్యులు మారితే మళ్లీ అనుమతి తీసుకోవాలి.తరచూ డాక్టర్లు మారే ఒక ఆస్పత్రిని ఏర్పాటు చేసినప్పుడు సంబంధి తడాక్టర్ ఎవరు, ఏ ఆస్పత్రి, నర్సింగ్ హోమ్ లేదా జ నరల్ ఆస్పత్రి, మల్టీకేర్ వైద్యశాఖకు తెలపాల్సి ఉం టుంది. అయితే కొందరు వైద్యాన్ని వ్యాపారం చేస్తూ ఎక్కడికెళ్లో డాక్టర్లను తీసుకువచ్చి ఆస్పత్రులను నె లకొల్పుతున్నారు. ఒకసారి న్యూరోసర్జన్ అని, మరోసారి ఫిజిషియన్ అంటూ ఆస్పత్రిలో డాక్టర్లను మార్చుతున్నారు. ఏదైనా ఆస్పత్రిలో డాక్టర్ మారి నప్పుడు వెంటనే వైద్యశాక నుంచి అనుమతి తీసు కోవాలి. ఇవేమీ పట్టించుకోవడం లేదు. కనిపించని పార్కింగ్. జగిత్యాలలో ఏ ఆస్పత్రిలోనూ పార్కింగ్ సౌకర్యం లేదు. రోడ్లపైనే వాహనాలు ఆపుతుంటారు. జిల్లా కేంద్రంలోని అశోక్నగర్, జంబిగద్దె, గొల్లపల్లి రోడ్, మహాలక్ష్మీ నగర్ తదితర ప్రాంతాల్లో ఎక్కువగా ఆస్పత్రులున్నాయి. ఏ ఆస్పత్రిలోనూ పార్కింగ్ ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బందికరంగా వె మారింది. ఆస్పత్రికి పేషెంట్లను తీసుకువస్తే రోడ్లన్నీ బ్లాక్ కావాల్సి ందే. అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులు అలాగే పాత హాస్పటల్ లో మేనేజ్మెంట్ మారుతున్న ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధన ప్రకారం అనుమతులు తీసుకోవాలని ఆసుపత్రులలో పనిచేసే సిబ్బందికి నిబంధన ప్రకారం వేతనాలు అందజేయాలని రోగుల వద్ద అధిక పీసులు వాసులు చేయవద్దని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## గ్రంథాలయాలను పరిశీలించిన కమిషనర్

**ఖమ్మం కార్పొరేషన్ జనవరి 4 ప్రభాతవార్త**

ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో ఉన్నటువంటి గాంధీ పార్క్ లో ఉన్న గ్రంథాలయం, అలాగే పాత మున్సిపల్ కార్యాలయంలో ఉన్నటువంటి గ్రంథాలయాలను శనివారం సందర్శించడం జరిగినది. అక్కడ పోటీ పరీక్షలకి ప్రిపేర్ అవుతున్న విద్యార్థులతో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ.. గ్రంథాలయంలో అన్ని వసతులు ఉన్నాయా లేదా అనేది అడిగి తెలుసుకోవడం జరిగింది వారికి ఇప్పుడు ఉన్న వసతులు కాక ఇంకేమైనా వసతులు కావాలా,పుస్తకాలు న్యూస్ పేపర్స్, కూర్చొని చదువుకోవడానికి టేబుల్స్ కుర్చీలన్నీ సరిపోను ఉన్నాయా లేదా అనేది అడిగి తెలుసుకున్నారు రోజు తాగడానికి వాటర్ , ఫ్యాన్లు , లైట్లు అన్ని పనిచేస్తున్నాయా లేదా అనేది కమిషనర్ గారు స్వయంగా పరిశీలించడం జరిగినది లైబ్రరీలో ఇంకేమైనా వసతులు కావాలంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు చెప్పడం జరిగినది పాత మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రంథాలయంలో విద్యార్థులతో మీకు ఇంకా ఏం వసతులు కావాలని అడగగా వారు తమకు లైబ్రరీ తెరచి ఉంచే సమయం పెంచాలని ఇంకొంచెం లైటింగ్ ఉండేలా చూడాలని అడగ్గా తక్షణమే అక్కడ ఉన్న ఇంజనీరింగ్ అధికారులతో లైట్లు ఏర్పాటు చేయాలని అంతే ఇప్పుడు ఉన్న టాయిలెట్స్ ని మహిళలు ఉపయోగించుకునేలా ఏర్పాటు చేయాలని పురుషుల కోసం ప్రత్యేకమైన టాయిలెట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు చెప్పడం జరిగినది లైబ్రరీ అధికారులతో మాట్లాడుతూ వారికి ఏమేం పుస్తకాలు కావాలో అవి అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలని అన్నారు అంతే పరీక్షలు దగ్గర పడుతున్నందున లైబ్రరీ సమయం ఉదయం నుంచి రాత్రి వేల వరకు ఓపెన్ చేసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగినది అంతే న్యూస్ పేపర్ చదివే వాళ్లందరి కోసం ప్రత్యేకమైన రూమును ఏర్పాటు చేయాలని న్యూస్ పేపర్ చదివే వాళ్ళ వల్ల పోటీ పరీక్షలకి సిద్ధమవుతున్న వారికి ఇబ్బంది కలుగుతున్నందున వారికి సపరేట్ రూమ్ ఏర్పాటు చేయాలని అన్నారు

## రోడ్డు భద్రతా వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

మొదటి పేజి తరువాయి..

ఈ సమావేశంలో పెద్దపల్లి నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్లు జె.అరుణశ్రీ, డి.వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రతా వారోత్స వాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రోడ్డు భద్రతా వారోత్స వాలను చేపడుతుందని అన్నారు. రోడ్డు భద్రతా ప్రమాణాలపై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా, మండల హెడ్ క్వార్టర్స్‌లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్అండ్‌బి, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలోని రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. భారీ తుపాన్లు, వరదలు, తదితర వాటి వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమదంలో అధికంగా ప్రాణాలు కొల్పోతున్నామని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్‌లో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్‌వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రోడ్డు ప్రమాదాలలో 75శాతం డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరికి రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాల్సిన నియమ, నిబంధనలపై అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్లు, భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో డిసిపి ఎం.చేతన, రవాణా శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## కంఠత్మకూర్ గ్రామ నివాసిపై రాళ్ల దాడి.... కేసు నమోదు

**ఎస్ఐ వీరభద్ర రావు వెల్లడి**

**కమలాపూర్, ప్రభాత వార్త:**

శనివారం మధ్యాహ్నం కంఠత్మకూర్ గ్రామానికి చెందిన మంతెపూరి రాజు తండ్రి మల్లయ్య, అతని స్నేహితుడు బుస్సా సురేందర్ తమ గ్రామం నుండి హైదరాబాద్‌కు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. మార్గమధ్యంలో అంబాల, నాగారం రహదారికి సమీపంలో కంఠత్మకూర్ గ్రామానికి చెందిన కుమ్మరి శివాజీ వారిని అడ్డుకున్నారు. అతను పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని రాజుపై రాళ్లతో దాడి చేసి, దుర్భాషలాడాడని ఆరోపిస్తూ, పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు సబ్ ఇన్‌స్పెక్టర్ వీరభద్రరావు తెలిపారు.

## 4ఎల్ గ్రామాలకు సాగు నీరందించండి

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలంలోని చివరి గ్రామాలైన కనపర్తి, బేతిగల్ గ్రామాలకు డిబిఎం 15 ఎస్సారెస్పీ కాలువలోని 4ఎల్ ఉపకాలువ ఈ నెల 1 తేదీన అధికారులు సాగు నీటిని విడుదల చేసిన నేటి వరకు అందకపోవడంతో సాగు నీరు లేక పంట పొలాలు సాగు చేసుకోలేకపోతున్నారని, వెంటనే ఎస్సారెస్పీ అధికారులు నీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, ఆ గ్రామాల రైతులతో పాటు కనపర్తి గ్రామ రైతు సంఘం అధ్యక్షుడు పత్తి సమ్మిరెడ్డి కోరుతున్నాడు.

## మున్సిపల్ నేరాలు ఛేదించడంలో సీసీకెమెరాల పాత్ర కీలకం

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 04**

నేరాలను ఛే దించడంలో, నిరో దించడంలో సీ సీకెమెరాల పాత్ర కీలక మని, జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో ముఖ్యమైన ప్రదే శాలలో సీసీకెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఏర్పాటుచేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. ఆయన శనివారం మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో సీసీకెమెరాల కమాండ్ కంట్రోల్‌సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మణుగూరు పట్టణవ్యాప్తంగా 92సీసీకెమెరాలు ఏర్పాటుచేసి వాటిని అనుసందానం చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా సీసీకెమెరాలలో వాహనాల నెంబర్లు క్యాప్చర్‌చేసే కెమెరాలు కూడా ఏర్పాటుచేయడమైందన్నారు. ప్రధానంగా వ్యాపార సముదాయాలు, గృహ యజమానులు, పరిశ్రమలు, ఇతర సంస్థలవారు వారి ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసుకొని నేరాలను అదుపుచేయడంలో తమవంతు కృషిచేయాలన్నారు. ఆధునిక సాంకేతికను ఉపయోగించడంలో తెలంగాణ పోలీస్‌శాఖ మొదటిస్థానంలో ఉందన్నారు. తొలుత ఆయన పోలీస్‌స్టేషన్‌లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి, సీఐ ఎస్.సతీష్‌కుమార్, ఎస్సై మేడా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ పట్టణ ప్రధాన కూడలిలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

**సుల్తానాబాద్ ప్రభాతవార్త:**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో చేపడుతున్న పలు రోడ్లు, డ్రైనేజీల నూతన నిర్మాణాలను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి శనివారం రోజున పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుల్తానా బాద్ పట్టణంలో ఇప్పటికే రూ.15 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం జరిగిందని, పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి శాంతినగర్ వరకు రూ.2.70 కోట్లను మంజూరు చేసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ నిర్మాణంలో భాగంగా రోడ్డును వెడల్పు చేస్తూ అంబేద్కర్ చౌరస్తా, ఎంపీడీవో కార్యాలయం చౌరస్తాలను ఐర్లాండ్ నమూనాలో అభివృద్ధి చేయడం జరుగుతుందని, మధ్యలో డివైడర్ నిర్మిస్తామని చెప్పారు. ఇందుకోసం అదనంగా రూ.2.50 కోట్ల నిధులను సమకూర్చనున్నట్లు చెప్పారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీకీ అదనంగా కేటాయించిన రూ.5 కోట్లతో పలుచోట్ల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. పట్టణంలోని చెరువును రూ.12.50 కోట్లతో మినీ ట్యాంక్ బండ్ గా సుందరీకరణ చేస్తామన్నారు. పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి రూపురేఖలను మార్చడమే తన లక్ష్యమన్నారు. గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పార్టీ పాలనలో సుల్తానాబాద్ అభివృద్ధి పట్ల పాలకులు సవతి తల్లి ప్రేమ చూపించారని గౌరవ ఎమ్మెల్యే అన్నారు. దీంతో పట్టణం అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిపోయిందన్నారు. తాను పట్టణాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్ది రూపురేఖలు మార్చు



తానని ఆయన స్పష్టం చేశారు. రోడ్ల వెడల్పు సహకరించిన ఇండ్ల యజమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్, కౌన్సిలర్లు, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ అక్రమ రిజిస్ట్రేషన్ లో సస్పెన్షన్ లో ఉన్న తహశీల్దార్ నరేష్ అరెస్ట్

### సీఐ వెంకటేశ్వర్లు

**చందుర్తి,జనవరి 04 ప్రభాతవార్త :**



ఓ మహిళకు చెందిన ఎకరం భూమిలో నుండి 36 గుంటల భూమిని మరో వ్యక్తి పేరు మీదకి అక్రమంగా పట్టా చేసిన తాహాసిల్దార్ ధర్పల్లి నరేష్ ను అరెస్టు చేయగా మరో ఐదుగురి పై కేసు నమోదు చేసినట్లు చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు.సీఐ కథనం ప్రకారం మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన సంటి లస్మవ్వ కు గ్రామ శివారులో సర్వే నెంబర్ 322/4/1 లో ఒక ఎకరం భూమి కలదు. గత 40 సంవత్సరాల నుండి సాగులో ఉన్నారు. భూమి సంబందించిన రైతుబంధు డబ్బులు కూడా వచ్చాయి. గత రైతుబంధు డబ్బులు రాకపోగా, లస్మవ్వ కూతురు ప్రమీల అధికారులను సంప్రదించింది. ధరణి పోర్టల్ నందు 40 గుంటలకు బదులు 6 గుంటల భూమి మాత్రమే చూపిం చడంతో చందుర్తి రెవెన్యూ కార్యాలయం లో విచారణ చేయగా మిగితా 34 గుంటల వ్యవసాయ భూమి ని మల్యాల గ్రామానికి చెందిన గోంటి రాజానర్సు పై అప్పటి తహసీల్దార్ నరేష్ సహకారంతో అక్రమంగా 201819 లో పట్టా మార్పు చేసినట్లు గుర్తించింది. దీంతో తన తల్లి లస్మవ్వ పేరుపై ఉన్న ఎకరం భూమిలో నుంచి 36 గుంటల భూమిని అక్రమంగా పట్టా చేయించుకున్న గొంటి రాజనర్సు తో పాటు పట్టా మార్పు చేసిన అప్పటి తాహా సిల్దార్ నరేష్ సహకరించిన అధికారులపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని లస్మవ్వ కూతురు సంటి ప్రమీల 27 నవంబర్ 2024 న చేసిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు,ఇప్పటికే మూడు కేసుల్లో ఉండి సస్పెన్షన్ లో ఉన్న తహసీల్దార్ నరేష్ ని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. అక్రమ పట్టా మార్పు చేయించుకున్న గుంటి రాజనర్సు మృతి చెందినట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు, చందుర్తి తాసిల్దారుగా పనిచేసిన నరేష్ అనంత పల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ భూమిని అక్రమంగా ఇతరులకు పట్టా చేయడంతో బాధితుల ఫిర్యాదు మేరకు అక్టోబర్ 19వ తేదీన పోలీసులు చేశారు, దీంతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తాసిల్దార్ నరేష్ ను అక్టోబర్ 26వ తేదీన సస్పెండ్ చేశారు, దీంతో మళ్ళీ రెండవ కేసులో నరేష్ ను శనివారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు, నరేష్ పై మూడపల్లి, మల్యాల గ్రామానికి చెందిన మరొక కేసు నమోదయింది.

### డాక్టర్ నాగ రమేష్ కృతజ్ఞతలు తెలిపిన లైబ్రరియన్, పాఠకులు

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త :**



గూగుల్, సెల్ ఫోన్ లో చదివే చదువు లకన్నా... పుస్తకాల ద్వారా చదవడం చాలా ఉపయోగకరమనీ, విద్య తోనే ఉన్నత శిఖరాలు చేరుకుంటామని డాక్టర్ పద్మావతి, నాగరమేశ్ దంపతులు అన్నారు.వేములవాడ పట్టణంలోని శాఖా గ్రంథాలయానికి శనివారం రెండో దఫా దాదాపు రూ. 20 వేల విలువైన పుస్తకాలను లైబ్రేరియన్ అనిత చేతుల మీదుగా పాఠకులకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగ రమేష్ మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వల్ల జ్ఞానం పెరుగుతుందని, పాఠ్య అంశంపై పట్టు పెరుగుతుందని అన్నారు. లైబ్రేరియన్ అనిత మాట్లాడుతూ ఇటీవలే నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న గ్రంథాలయంలో పూర్తిస్థాయి పుస్తకాలు లేవనీ, దాతలు పుస్తకాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పుస్తక ప్రియులు వైద్య దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గోదాదేవికి ప్రత్యేక పూజలు

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**

ధనుర్మాసం సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయం ముందు నుండి వేణుగోపాలస్వామి ఆలయం వరకు పెద్ద ఎత్తున మహిళలు గోదాదేవి అమ్మవారికి సమర్పించేందుకు వివిధ రకాల పదార్థాలు, పట్టు చీరలు, స్వామివారికి పట్టు పంచల తో శోభయాత్ర గా తరలివచ్చారుధనుర్మాసం పురస్కరించుకొని వేములవాడ వేణుగోపాల స్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారికి సారే ఉత్సవం తో పాటు పారాయణం నిర్వహించారు, 30 సంవత్సరాలు నుంచి ఇదే విధంగా అమ్మవారికి సారే ఉత్సవం జరుపుతున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు భక్తులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాజీ ఎంపీటీసి కుటుంబ పరామర్శ

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త**

జగిత్యాల రూరల్ మండలం మొరపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ కట్ట రాజేందర్ తండ్రి కట్ట భూమయ్య మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వెంట పిఏసిఎస్ చైర్మన్ పత్తి రెడ్డి మహిపాల్ రెడ్డి, నాయకులు బాలముకుందం కమలాకర్ రావు, సదానందం,రామ్మోహన్,తిరుపతి రావు,గంగాధర్,రాజీ రెడ్డి,అర్ ఏం పీ వేణుగోపాల్, తదితరులు ఉన్నారు.

## జిల్లాలో ఆర్బీఐ క్యాలెండర్ ఆవిష్కరణ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆర్బీఐ క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు జిల్లా ప్రజలకు బ్యాంకింగ్ గురించి అవగాహన కల్పించడానికి ముఖ్యమైన సందేశాలను అందించారు. బ్యాంకింగ్ సేవలు మరియు సదుపాయాలను సక్రమంగా ఉపయోగించుకోవడం, అలాగే డిజిటల్ పేమెంట్స్, ఫైనాన్షియల్ లిటరసీ, మరియు బ్యాంకింగ్ సేవల ప్రాముఖ్యతను ప్రజలకు చేరవేయడం వంటి అంశాలపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా ప్రజలకు ఆర్బీఐ యొక్క సేవల గురించి అవగాహన పెరగడంతో పాటు, ఫైనాన్షియల్ పరిపక్వతకు దారితీసే సూచనలు చేయబడినవి.






## డబ్బులు ఇవ్వాలని ఇబ్బందులు చేసినందుకు మహిళ ఆత్మహత్య

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



డబ్బులు ఇవ్వాలని సూటిపోటి మాటలతో నోటికి ఇష్టం వచ్చినట్లు మహిళను కించపరచడంతో సదర్ మహిళ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసు కున్న సంఘటన పట్టణంలో చోటు చేసు కుంది. వివరాల్లోకి వెళితే మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ కు చెందిన చిలగాని సత్యనారాయణ భారతి దంపతులకు ఇద్దరు కొడుకులు కాగా కొడుకులకు బట్టలు వ్యాపారంలో నష్టం రావడంతో ఆర్థికంగా కుంగదిగారు. అదే కాలనీలో నివాసం ఉంటున్న గుండ మురళి వద్ద 3 లక్షల రూపాయలు అప్పుగా తీసుకొని దానికి బదులు మిత్తితో 6 లక్షలు చెల్లించగా , అయినప్పటికీ ఇంకా రెండు లక్షలు వస్తాయని ఇవ్వకుంటే చెక్ బౌన్స్ వేస్తానని గుండ మురళి శుక్రవారం సాయంత్రం చిలగాని భారతి ఇంటికి వెళ్లి భారతి తో నోటికి ఇష్టం వచ్చినట్లు డబ్బులు ఇవ్వకుంటే చావు అని అనడంతో మనస్థాపానికి గురైన భారతి శుక్రవారం రాత్రి తన ఇంటి సమీపంలోని కోర్టు ఆవరణలో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని మృతురాలి కొడుకులు పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్సై శ్రావణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. ఈ మేరకు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. ఇంటి ముందు శవంతో మోన దీక్ష.తన తల్లి భారతి, గుండ మురళి నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడి డబ్బులు ఇవ్వకుంటే చావు అని అనడంతో తన మనస్థాపానికి గురై ఉరి వేసుకుని మృతి చెందిందని మృతురాలి కొడుకులు సంతోష్ ,సందీప్ లు ఆరోపించారు. పోస్టుమార్టం నిర్వహించాక మృతదేహాన్ని అక్కడినుండి గాంధీనగర్ లో గల గుండ మురళి ఇంటి ముందు వేసి మోన దీక్ష చేయగా పోలీసులు సంఘటనకు చేరుకొని శాంతింపజేసి మృతదేహాన్ని అక్కడి నుండి తొలగించి దగ్గరుండి దహన సంస్కారాలు చేయించారు. వివాహ మృతితో పట్టణంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి.

## రిటైర్డ్ తహశీల్దార్లపై కేసు నమోదు

**చందుర్తి జనవరి 4 ప్రభాతవార్త:**



చందుర్తి మండలంలో విధులు నిర్వహించి రిటైర్డ్ అయిన మరో ఇద్దరు తహసిల్దార్ లపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం ఎన్గల్ గ్రామానికి చెందిన గుంటి రాజయ్య కు సంబంధించిన సర్వే నెంబరు 516 లోని ఐదు గుంటల భూమిని ఇదే గ్రామానికి చెందిన మరొకరిపై అక్రమ పట్టా చేసిన వ్యవహారం లో ఒకరిని, మల్యాల గ్రామానికి చెందిన నేరెళ్ల ఎల్లయ్యకు సంబంధించిన సర్వే నెంబరు 893 లో గల 18 గుంటల భూమిని గ్రామానికి చెందిన మరొకరిపై అక్రమ పట్టా చేసిన వ్యవహారంలో మరొకరి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. చందుర్తి తాహసిల్దార్ కార్యాలయంలో భూముల అక్రమ పట్టాల వ్యవహారం బయటపడడంతో రెవెన్యూ లో పనిచేసిన సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు.

## డాక్యుమెంట్ రైటర్ అరెస్టు

**చందుర్తి జనవరి 4 ప్రభాతవార్త:**

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన నేరళ్ల రమేష్ అనే డాక్యుమెంట్ రైటర్ ను శనివారం అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు చందుర్తి ఎస్ఐ అంజయ్య తెలిపారు, డిసెంబర్ 10వ తేదీన నర్సింగాపూర్ గ్రామానికి చెందిన జాగిరి నర్సయ్య ఇచ్చిన ఫిర్యాదు పై జాగిరి మానస, జాగిరి పరుశురాం అనే వారిని ఇప్పటికే అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు, అదే కేసులో పరారీలో ఉన్న నేరెళ్ల రమేష్ కోర్టులో లొంగిపోగా న్యాయస్థానంలో రమేష్ ను జైలుకు తరలించినట్లు తెలిపారు, అదేవిధంగా చందుర్తి గ్రామానికి చెందిన లింగాల వజ్రవ్వ చెందిన ఇంటిని తన సోదరుడు చింతకుంట మల్లయ్య నర్సింగాపూర్ తన యొక్క కూతురి కి వజ్రవ్వ ఇంటిని నీ అక్రమ రిజిస్ట్రేషన్ చేశాడని దానికి నేరెళ్ల రమేష్ సహకరించడని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేయడం జరిగినది ఇట్టి కేసు నందు కూడా నేరెళ్ల రమేష్ ని కోర్టు నందు ప్రవేశపెట్టడం జరిగిందని ఎస్సై అంజయ్య తెలిపారు.




# బాధితులకు మరింత నమ్మకం పెరిగేలా ప్రతీ ఒక్క అధికారి పని చేయాలి

– రామగుండం పోలీస్ కమిషనర్
ఎం.శ్రీనివాస్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం),
ప్రభాతవార్త.



బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, వారికి మరింత నమ్మకం పెరిగేలా ప్రతీ ఒక్క అధికారి పని చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న కోర్టు డ్యూటీ ఆఫీసర్స్, కోర్టు లైసెన్ ఆఫీసర్స్‌తో కమిషనరేట్‌లో సిపి సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ కోర్టు డ్యూటీ ఆఫీసర్‌లు నేరస్థులు శిక్ష నుంచి తప్పించుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించి, నేరస్తులకు శిక్షలు పడేలా కృషి చేయాలని సూచించారు. కోర్టులలో అండర్ ట్రయల్ ఖైదీలను జైలు నుంచి పోలీసు ఎస్కార్ట్ ద్వారా తగు జాగ్రత్తలు తీసుకొని, జైల్ అథారిటీస్, కోర్టు స్టాఫ్, సంబంధిత అధికారుల సమన్వయంతో కోర్టులో ప్రవేశ పెట్టాలని, అదేవిధంగా నేరస్తులకు శిక్ష పడే విధంగా సాక్షులను ప్రవేశ పెట్టి ట్రయల్ సజావుగా జరిగేవిధంగా చూడాలని సిఎం అన్నారు. నిందితులకు శిక్షలు పడేటట్లు సాక్షులను మోటివేషన్ చేయాలని, ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం సాక్షులను కోర్టులో హాజరు పరచాలని సూచించారు. కోర్టులో డిస్పోజలైన కేసులను లింకు నందు తప్పకుండా అప్లోడ్ చేయాలని, కోర్టు నందు ట్రయల్ జరిగిన కేసులు ఎంటర్ చేసినచో పెండింగ్ లేకుండా ఉంటుందని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, బాధితులకు మరింత నమ్మకం పెరిగేలా ప్రతీ ఒక్క అధికారి పని చేయాలని సూచించారు. అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, ఎసిపి ప్రతాప్, సురేంద్ర, లీగల్ సెల్ ఇన్స్పెక్టర్ కృష్ణ, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ సతీష్, పెద్దపల్లి, మంచిర్యాల ఉన్నారు.

## శ్రీసాయి ఆదాయం రూ. 2లక్షల 69వేలు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీసాయిరామ దేవాలయంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో హుండీలను శనివారం నిర్వహించారు. ఈ లెక్కింపులో రూ. 2లక్షల 69వేల 99లు నగదు రూపంలో ఆలయానికి ఆదాయంగా సమకూరింది. ఈ కార్యక్రమంలో దేవాదాయ పర్యవేక్షణ అధికారి ఎం.రాజమొగిలి, ఆలయ ఈఓ కాంతారెడ్డి, అర్చకులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ప్రహారీ నిర్మాణానికి భూమిపూజ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి ఆలయ ప్రహరీ గోడను రూ. 60లక్షల వ్యయంతో నిర్మిస్తుండగా ఆలయ ప్రహరీ కొరకు దాతలు ముందుకు వస్తున్నారు. పట్టణానికి చెందిన కోరుట్ల వ్యాస్తవ్యులు, రాగోజిపేట్ గురుస్వామి, అయ్యప్ప దీక్షాపరులు అమరవాది మనోహర్‌రావు–లతల కుమారుడు మనోజ్‌కుమార్–కళ్యాణి దంపతులు రూ.25వేల 116, వాన్కార్ శ్రీనివాస్–హారిక, వేణు–విద్య దంపతులు రూ. 25వేల 116లు ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ఆలయ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగాన్ని తగ్గించేందుకు కృషి చేస్తా

-ఎమ్మెల్సీ అభ్యర్థి బీఎన్.రావు

కోరుట్ల, ప్రభాతవార్త



రాబోయే ఎన్నికల్లో తాను ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, తనను ఆధరించి గెలిపిస్తే నిరుద్యోగాన్ని తగ్గించి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి, కీళ్ల, కండరాల వైద్య నిపుణులు బండారి నరేందర్‌రావు అన్నారు. పట్టణంలోని ఐబి గెస్ట్ హౌజ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారానే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధి మధ్య అసమానత, ఆర్థిక పెట్టుబడిలో లోపాలు, విద్యా, ఉద్యోగాల మధ్య అవగాహన లేకపోవడం వంటి అంశాలు నిరుద్యోగానికి సమస్యగా మారిందన్నారు. తనని ఎమ్మెల్సీగా గెలుపిస్తే రెండు లక్షల ప్రభుత్వ, 4లక్షల ప్రైవేట్ ఉద్యోగాలకు కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో ప్రముఖ వైద్యులు అనూప్‌రావు, మహదేవ్, గంగాసాగర్‌రెడ్డి, నాయకులు నాగం భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అబాసక్‌పై శిక్షణా తరగతులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

వరల్డ్ బెస్ట్ అబాకస్ టీచర్ గంగాధర్ ఆధ్వర్యంలో అబాకస్‌పై ఉచితంగా శిక్షణ తరగతులు నిర్వహించారు. పిల్లలకు పెన్ పేపర్ లేకుండా క్యాలిక్యులేటర్ కంటే వేగంగా 10చేతి వేళ్లపై పదివేల సంఖ్య వరకు లెక్కించే కార్యక్రమం లెవల్ ఉచిత శిక్షణ శిబిరంలో జాయిన్ కావాలని, ఉచితంగా అబాకస్ నేర్చుకునే అవకాశాన్ని కల్పిద్దామని గంగాధర్ తెలిపారు. పట్టణంలోని కటుకం సంగయ్య పంక్షనహ హాల్‌లో జనవరి 5న రెండు బ్యాచ్‌లతో శిక్షణ నిర్వహించబడుతుందన్నారు. పిల్లల తల్లిదండ్రులు పిల్లలను తీసుకొని ఈ కార్యక్రమానికి హాజరై ఒకటవ లెవల్ ఆన్‌లైన్‌లో ఉచిత శిక్షణ పొందాలని చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు అడ్లగట్ల సాహితి అన్నారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ

మల్లాపూర్, ప్రభాతవార్త:



ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటా వివరించాలని మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మల్లాపూర్ మండలం రాఘవపేట్ గ్రామంలో మునురుకాపు రైతు మిత్ర సంఘం నిర్మాణం కోసం మజూరైన ఎంపీ లాండ్స్ నిధులు రూ. 4 లక్ష ల ప్రొసీడింగ్ పత్రాలను శనివారం అందజేసి రాబోయే పంచాయితీ స్థానిక ఎలక్షన్లను గెలుపు లక్ష్యంగా పనిచేయాలన్నారు. అలాగే బీజేపీ నాయకులు కార్యకర్తలు గడపగడప వెళ్లి కేంద్ర పథకాలను రాష్ట్ర అభివృద్ధికి అందిస్తున్న నిధుల గురించి వివరించాలని అన్నారు. అలాగే మున్నూరు కాపు రైతు మిత్ర సంఘం నిధులు మంజూరు చేసినదుకు గాను రాఘవపేట గ్రామ మున్నూర్ కాపు సంఘం సభ్యులు, నాయకులు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల బిజెపి ఇంచార్జి వద్దిపల్లి శ్రీనివాస్, కోరుట్ల నియోజకవర్గం బిజెపి కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, బీజేపీ జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి ,బిజెపి మహిళా జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు బైనా ప్రశాంత్ ,మల్లాపూర్ మండల కిషన్ మోర్చా అధ్యక్షులు దేశెట్టి భూమేష్, శక్తి కేంద్రం ఇంచార్జి నిరంజన్ , బూత్ అధ్యక్షులు దేశెట్టి కిరణ్, సూది దేవేందర్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చిట్యాల రాజేష్ , ఉపాధ్యక్షులు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలు ఆందోళనకు గురికావద్దు

గూడూరు, జనవరి 4, ప్రభాతవార్త

మండలంలోని ఏజెన్సీ గ్రామాలకు చెందిన ఆదివాసీలు ఎలాంటి అభద్రతాభావానికి, ఆందోళనకు గురికావద్దని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఈసం సుధాకర్, పడిగె నాగేశ్వర్‌రావు అన్నారు. గూడూరులో శనివారం నిర్వహించిన తుడుందెబ్బ నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూలు ద్వారా గుర్తించిన షెడ్యూల్డు గిరిజన గ్రామాలను ఆ జాబితా నుండి తొలిగించడం ఎవరి వల్ల కాదని, రాజ్యాంగ హక్కులను హరించే హక్కు ఎవరికి లేదని అన్నారు. ఆదివాసీ చట్టాలు, జిఓలను పకడ్బందీగా అమలు చేయించుకునే దిశగా ఆదివాసీలు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.

## కర్మానుసారమే జీవిత ఘటనలు

కోరుట్ల, ప్రభాతవార్త :

ఎంతటి వారికైనా కర్మను తప్పించుకునే అవకాశం లేదని, కర్మానుసారమే మన జీవితంలో ఘటనలు చోటు చేసుకుంటాయని బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ అన్నారు. కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో ఖిలష్టాదశ పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంభిలో భాగంగా శనివారం బ్రహ్మవైవర్త పురాణ సప్తాహ ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది. సకల చరాచర సృష్టి కారకుడు బ్రహ్మ, లయ కారకుడు మహేశ్వరుడని, మధ్యలో మనం చేసిన కర్మానుసారమే అన్ని ఘటనలు జరుగుతాయన్నారు. సాంకేతికత ఎంత పెరిగినా, ప్రాచీన ఋషులు అందించిన విజ్ఞానమే అదంతా అన్నారు. వైద్య రంగంలో శస్త్ర చికిత్స పూర్వం మన మునులు మనకందించిన వరమన్నారు. ప్రాచీన కాలంలో ఋషులు చూపిన మార్గమే ప్రస్తుత ఆధునిక సాంకేతిక మార్గమని పలు విశేషాలను మహేశ్వరశర్మ సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజేంద్రప్రసాద్, నిర్వాహకులు డాక్టర్ వేముల ప్రభాకర్, వనపర్తి చంద్రం, భోగ శ్రీధర్, మంచాల రాజలింగం, దొంతుల సుందరవరదరాజన్, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం

మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉమ్మడి రవి

భీమారం, ప్రభాతవార్త:



సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల ఉమ్మడి మెడిపెల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉమ్మడి రవి హర్షం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా అణగారిన మహిళలకు అక్షర జ్ఞానం అందించిన మహనీయులు సావిత్రి బాయి పూలే అని కొనియాడారు..ఆ మహనీయురాలి జయంతిని మహిళా ఉపా ధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం మహిళలందరికీ గర్వకా రణమన్నారు.

## భీమారం మండల కేంద్రానికి నూతన సబ్ స్టేషన్ మంజూరు

భీమారం, ప్రభాతవార్త :

భీమారం మండల కేంద్రానికి 2 కోట్ల 20 లక్షల రూపాయలతో 33/11 కేవి నూతన సబ్ స్టేషన్ ను మంజూరు చేస్తూ సీఎండీ కే వరుణ్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.. భీమారం మండల ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నా నూతన సబ్ స్టేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కృషి తో మంజూరు కావడం జరిగింది.. నూతన సబ్ స్టేషన్ మంజూరు కావడం పట్ల రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం వల్ల రైతులకు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందజేయడం జరుగుతుంది. ఈ సబ్ స్టేషన్ మంజూరికి కృషిచేసిన ప్రభుత్వ విప్ కు ప్రజల ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు..

## మూడు దుకాణాల్లో చోరీ

నగదు అపహరణ

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని జాతీయ రహదారిపై గల మూడు దుకాణాల్లో చోరీలు జరిగిన సంఘటన శనివారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. వివరాల ప్రకారం స్థానిక రహదారిపై ఉన్న ఓం దుర్గా ఆటోమొబైల్స్, కిడ్స్ మాల్, రాందేవ్ ప్లైవుడ్, గ్లాస్ అండ్ హార్డ్‌వేర్ దుకాణాల షెటర్‌లు పగుల గొట్టి అందులో ఉన్న నగదును గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. దుండగులు మొఖానికి మాస్క్ వేసుకొని క్యాష్ కౌంటలను పగులగొట్టి నగదు అపహరించుకు వెళ్లిన దృశ్యాలు సిసి కెమెరాల్లో నమోదు అయ్యాయి. ఓందుర్గా, రాందేవ్ ప్లైవుడ్‌లో నగదు లేకపోగా, కిడ్స్ మాల్‌లో రూ.10వేలు ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. సంఘటన స్థలానికి పోలీసులు చేసుకొని నిందితుల వేలిముద్రల నమూనాలు సేకరించగా, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

# ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తా

### పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కారంలో తన వంతు పాత్ర పోషిస్తానని పట్ట బద్రుల ఎమ్మెల్సీ టీ .జీవన్ రెడ్డి అన్నారు శనివారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ 2025 సంవత్సర నూతన డైరీని ఆవిష్కరించి మాట్లాడుతూ తాను ఎల్లప్పుడూ ఉపాధ్యాయుల పక్షపాతిని అని ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండి ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇస్తూ సమస్యల పరిష్కారంలో ముందున్నానని అన్నారు ఈ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులను కల్పించడంలో చిట్టి వంచన లేకుండా కృషిచేసి అన్ని పాఠశాలలకు భవనాల నిర్మించాలని తెలిపారు ఉపాధ్యాయ ఉద్యోగులను తీవ్ర నిరాశకు గురిచేసిన 317 జీవో ద్వారా ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరించడంలో తన వంతు పాత్ర పోషిస్తానన్నారు ఉపాధ్యాయ ఉద్యోగులకు రావలసినటువంటి ఆర్థిక లాభాలు పిఆర్సి డిఎలు ఇతర పెండింగ్ అంశాలన్నిటి పైన తాను ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేస్తానన్నారు విద్యారంగం బాగున్నప్పుడే సమాజం తెలంగాణ పునర్నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేని దన్నారు ఈ ప్రాంత వాసిగా తాను ఎల్లప్పుడూ ఉపాధ్యాయ ఉద్యోగులకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య బోయినపల్లి ప్రసాదరావు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆయిల్నిని నరేందర్ రావు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్నాల రాజశేఖర్ రాష్ట్ర బాధ్యులు ఏలిగేటి రాజేంద్రప్రసాద్ గడ్డం మహిపాల్ రెడ్డి జిల్లా మహిళా కో కన్వీనర్ ఎం శ్రావణి జిల్లా కార్యవర్గ సభ్యులు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త

## బైలా నిబంధనవళిపై శిక్షణ తరగతులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండల కేంద్రంలో మండల సమాఖ్య సమావేశ మందిరములో శనివారం రోజున మండల గ్రామ మహిళ సమాఖ్యల సర్వ సభ్య సమావేశాల నిర్వహణ బైలా లో మార్పులు చేర్పులు నాయకత్వ లక్షణాలు మార్పిడి తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాల మాక్స్ ఆక్ట్ చట్టం 1995 ప్రకారం ప్రస్తుతం కార్యక్రమాలు నిర్వహించేలా బైలా లో కొన్ని మార్పులు చేర్పులు చేయడం జరిగిందని ఇందుకోసం జిల్లా స్థాయిలో శిక్షణ తరగతులు నిర్వహించినారని అట్టి శిక్షణ పొందిన సిబ్బంది మండల స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సెర్ప్ సిబ్బంది ఇట్టి శిక్షణ పొందిన తర్వాత గ్రామ సంఘాలలో గ్రామ సంఘాలలో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని అవగాహన కార్యక్రమాలు తర్వాత జిల్లా నుండి లేదా మండలాల ప్రత్యేక పరిశీలకుల ఆధ్వర్యంలో కొత్త బైలా ప్రకారం గ్రామ సంఘాలలో స్వశక్తి సభ్యుల ఈ సి.సభ్యులు ఆఫీస్ బేరర్ల ఎంపిక ప్రక్రియ చెపెట్టేలా చూడాలని జిల్లా సెర్ప్ ఆదనపు ప్రాజెక్టు డైరెక్టర్ చరణ్ దాస్ అన్నారు ఇట్టి సమావేశంలో స్త్రీనిది ఆర్.యం. రాంనారాయణ ఎపియం వి.గంగాధర్, సి.సి.లు. గంగారాం సాగర్ రవీందర్ మరియా గంగారాం రూరల్ అర్బన్ మండలాల సమాఖ్య అధ్యక్షురాళ్లు యం.సత్తవ్వ డి.గంగజమున అన్ని గ్రామాల వి.ఓ.అధ్యక్షురాళ్లు వి.ఓ.ఏ.లు సిబ్బంది తదితరులు హాజరయ్యారు

## అదనపు కలెక్టర్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల టీఎన్జీవోలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా టిఎన్జీవో అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి , జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ (ఎఫ్ఎసి) గౌతమ్ రెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచటానికి కృషి చేద్దామని, ఉద్యోగులం దరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు సాహెబ్ బాబు, రవి చంద్ర, రాజేందర్, రవి కుమార్, రాజేశం, మమత, శైలజ, విజయలక్ష్మి, సుగుణాకర్, మధుకర్, ప్రమోద్, శరత్, వెంకటపవన్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలో ఇంటర్నేషనల్ వైశ్ ఫెడరేషన్ క్యాలెండర్‌ను జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ శనివారం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో వైశ్ ఫెడరేషన్ అద్యక్షులు శంకర్ మరియు కమటల శ్రీనివాస్ ,పిప్పరి అనిత ,ఫెడరేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మోడల్ స్కూల్ కండ్లపల్లిలో 202526 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో 100 సీట్లకు ప్రవేశం పొందడానికి 7వ 8వ,9వ,10వ తరగతులలో మిగిలిన సీట్లకు ప్రవేశం పొందడానికి ఈ నెల 6వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవలిసిందిగా జగిత్యాల మండల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డి. సరితాదేవి తెలిపారు. దరఖాస్తు చేసుకొనే విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు ఏప్రిల్ 13వ తేదీ ఆదివారం ఉదయం 10గంటల నుండి 12గంటల వరకు 7వ నుంచి 10వ తరగతి వరకు మిగిలిన సీట్లకు ఏప్రిల్ 13వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు ఏప్రిల్ 3వ తేదీ నుంచి వెబ్‌సైట్‌లో హాల్ టికెట్లు అందుబాటులో ఉంటాయని ప్రిన్సిపాల్ సరితాదేవి తెలిపారు

## కోకో వరల్డ్ కప్ 2024-25 ఇంటర్నేషనల్ టెక్నికల్ అఫీషియల్‌గా రవి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



ఈనెల 13 నుండి 19 వరకు కోకో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో జరగనున్న ప్రపంచవ్యాప్తంగా 24 దేశాలు పాల్గొనే కోకో వరల్డ్ కప్ 2024 -2025 కు ఇంటర్నేషనల్ టెక్నికల్ అఫీషియల్ గా గవర్నమెంట్ హై స్కూల్ సారంగాపూర్ లో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్ అనంతుల రవి ఎంపికయ్యారు ఈ సందర్భంగా రవిని జిల్లా విద్యాధికారి రాము అభినందించారు ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఫిజికల్ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి ఉపాధ్యాయులు సతీష్ గోపి తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ పతకాలకు ఎంపిక అయిన వారిని అభినందించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలీస్ పతకాలు ఎంపిక అయన పోలీస్ సిబ్బంది జిల్లా ఎస్పి ని పోలీస్ ప్రదాన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ..విధినిర్వహణలో భాగంగా కష్టించి పనిచేసే వారికి గుర్తింపు వస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించి విధినిర్వహణలో నిజాయితీని కనబరుస్తూ మరెన్నో పథకాలు అందుకోవాలని ఎస్పి ఆకాంక్షించారు. హెడ్ కానిస్టేబుల్ రాములు( సేవ పథకం).హెడ్ కానిస్టేబుల్ ఉపేందర్ రాజు ( సేవ పథకం).హెడ్ కానిస్టేబుల్ మొయినుద్దీన్ (సేవ పథకం).హెడ్ కానిస్టేబుల్ నసీముద్దీన్ (సేవ పథకం).హెడ్ కానిస్టేబుల్ శంకరయ్య (సేవ పథకం) .హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ తకీయుద్దన్ (సేవ పథకం).హెడ్ కానిస్టేబుల్ పోచయ్య(సేవ పథకం) హెడ్ కానిస్టేబుల్ మోహన్ లాల్(సేవ పథకం)యొక్క కార్య క్రమంలో అదనపు ఎస్పి భీమ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



## రోడ్లు ఊడ్చి సమగ్ర శిక్ష ఉద్యోగుల వినూత్న నిరసన

జగిత్యాల టౌన్ ప్రభాతవార్త:

సమగ్ర శిక్ష ఉద్యోగులు శనివారం రోడ్లు ఊడ్చి వినూత్నంగా నిరసన



కార్యక్రమం చేపట్టారు. తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని అప్పటి వరకు పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె 26వ రోజుకు చేరింది. 26వ రోజు జిల్లా కేంద్రంలోని తాసిల్ చౌరస్తా వద్ద రోడ్లు ఊడ్చి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. అరకొర జీతాలతో జీవితాలు సాగిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల జీవితంలో వెలుగులు నింపేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అన్ని రింగుల ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించాలి

– రామగుండం ఎంవిఐ కె.సంతోష్ రెడ్డి

– విశ్వ భారతిలో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం

గోదావరిఖని, ప్రభాతవార్త.

విద్యార్థులు తల్లిదండ్రులకు, చుట్టూ పక్కల ఉన్న వారికి, మీకు తెలిసిన వారికి ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించాలని రామగుండం మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కె.సంతోష్ రెడ్డి, రామగుండం ట్రాఫిక్ సిఐ బి.రాజేశ్వర రావులు సూచించారు. ఎన్టీపీసీలోని విశ్వభారతి హైస్కూల్‌లో పాఠశాల హెడ్ మాస్టర్ బందారపు తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్ల మీద జరిగేటువంటి ప్రమాదాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి, హెల్మెట్ వాడకం, సీట్ బెల్ట్ ధరించడంపై వారు అవగాహన కల్పించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులను కూడా హెల్మెట్ లేకుండా భయటకు పంపించకూడదని మీరే గుర్తు చేస్తూ వారికి తగు జాగ్రత్తలు చెప్తే తప్పకుండా పాటిస్తారని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు సిహెచ్.ప్రదీప్ సాగర్, సిహెచ్.నిఖిల్ కుమార్‌రెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఎస్ఐ జి.హరిశేఖర్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్‌తోపాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
చందుర్తి జనవరి 4 ప్రభాతవార్త :



అభివృద్ధి, సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు, శనివారం చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలో వివిధ గ్రామాలకు చెందిన వారికి 53 లక్షల 6 వేల విలువ గల 53 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారాక్ చెక్కులను, 16 లక్షల 78 వేల విలువ గల 52 ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ప్రభుత్వ విప్ పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు, పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి రెండు లక్షల ఆర్థిక సహాయం చేయడం జరిగిందని, మళ్లీ పది సంవత్సరాల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోగ్యశ్రీ పరిమితి పది లక్షలకు పెంచడం జరిగిందన్నారు, వేములవాడ నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు సుమారు 11 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, ఎల్ వో సి లను మంజూరు చేయడం జరిగిందన్నారు, పేదవారికి ఆరోగ్యపరంగా ఇబ్బందులు తలెత్తితే ఎల్ఓసిలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.. ఇప్పటికే మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని తెలిపారు.. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆనాడు రైతులకు ఉచిత కరెంటు ప్రారంభించారని, మహిళలను లక్షాధికారులు చేయడానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేశారన్నారు. రైతులకు వడగళ్ల వాన వల్ల నష్టపోతే నష్టపరిహారంతో పాటు, పంట బీమా సౌకర్యాన్ని కల్పించామని అన్నారు.. రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వంలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతుందన్నారు.. ప్రతీ పెద వారికి మెరుగైన వైద్యం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందనీ తెలిపారు... రైతులను రాజుగా చేసే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని అందులో భాగంగా రైతులకు ఏకకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేశామన్నారు.. గత ప్రభుత్వం రైతు రుణమాఫీ పేరిట పావలా పావల చేసారే తప్ప పూర్తిగా చేయలేదన్నారు.. ప్రజా ప్రభుత్వం లో సంవత్సరం పూర్తి కాకుండానే ఇంచుమించు 21 వేల కోట్లు మేర రైతు రుణమాఫీ చేసామన్నారు.. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో వరి దాన్యం కొనుగోలు పూర్తి చేశామని తెలిపారు.. గత ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలో తాలు తప్ప పేరుట రైతులను నిలువ దోచేసిందని అప్పటికి ప్రజా ప్రభుత్వంలో కొనుగోలకు తేడా స్పష్టంగా ఉందని తెలిపారు.. చందుర్తి మేడిపల్లి మండల ప్రజల చిరకాల కోరిక అయిన చందుర్తి మోత్కరావుపేట రోడ్డు నిర్మాణానికి మొదటి దశ అనుమతులను 1 సంవత్సర కాలంలోనే తీసుకువచ్చామని తెలిపారు.. ఆనాడు ప్రతిపక్షంలో కొట్లాడిన వాటిపై నేడు ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ముందుకు పోతున్నామని అన్నారు.. మోత్కరావుపేట చందుర్తి రోడ్డు నిర్మాణానికి వడివడిగా అడుగులు పడుతున్నాయని బ్రిడ్జిల నిర్మాణం చేపడతామని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.. ఇప్పటికే చందుర్తి మండల పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు ఈజీఎస్ నిధులు మూడు కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు.. రాజకీయాలకతీతంగా మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఇన్చార్జి ఎంపీడీవో ప్రదీప్, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య కార్మికులను మత్యకార రైతులుగా గుర్తించండి

### - మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి కుమార్

మంథని ప్రభాతవార్త:



రాష్ట్రంలోనే మత్స్యకార కార్మికులను మత్స్యకార రైతులుగా గుర్తించాలని పెద్దపల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం సభ్యుడు మంథని అధ్యక్షుడు పోతనమైన క్రాంతి కుమార్ రాష్ట్ర మత్స్యశాఖ చైర్మన్ను కోరారు. శనివారం హైదరాబాదులోనీ రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కార్యా లయం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులను మత్స్యకార రైతులుగా గుర్తించి ఈ సంవత్సరం నుండి అయిన మత్స్యకార్మికుల కు నాణ్యమైన పెద్దసైజు చేపపిల్లను పంపిణీ జరిగేలా చూసి మత్స్యశాఖ ప్రభుత్వ పథకాలు ప్రవేశ పెట్టీ మత్స్యకారులకు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట మంథని మత్స్య శాఖ డైరెక్టర్ గుండా సాగర్ ఉన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి

*గూడూరు, జనవరి 4, ప్రభాతవార్త*

మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలోని దొరవారితిమ్మాపురం గ్రామ పరిధిలో అక్కడి రైతులు సాగు చేస్తున్న పంటలను మండల వ్యవసాయాధికారి ఎండి అబ్దుల్‌మాలిక్ శనివారం పరిశీలించారు. ఆ గ్రామ శివారులో యాసంగి సాగుకు పోసిన నారు మడులను అదే విధంగా మక్కజొన్న పంటలను ఆయన పరిశీలించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో నారుమడిలో జింకుధాతు లోపం ఏర్పడే అవకాశం ఉందని రైతులకు సూచించిన ఎఓ దాని నివారణకు పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను వారికి వివరించారు. జింక్ సల్ఫేట్‌ను నీటిలో కలిపి పిచికారి చేస్తే ఈ సమస్య నుండి బయటపడవచ్చన్నారు. నాటు వేసిన వరికి కాండం తొలుచు పురుగు ఆశిస్తే క్లోరాంట్రనిలిప్రోల్ 0.4 ఎంజి గుళికలను పొలంలో వేసుకోవాలని కోరారు. మక్కజొన్న పంటకు కత్తెర పురుగు ఆశిస్తే ఎకరానికి పది చొప్పున లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని, వేపనూనెను నీటితో కలిపి పిచికారి చేయాలని, ఒకవేళ పురుగు ఉధృతి అధికంగా ఉంటే క్లోరాంట్రనిలిప్రోల్ లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ నిటితో కలిపి పిచికారి చేయాలని సూచించారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్
జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ 32వ వార్డు లో 20 లక్షల నిధులతో, 33వ వార్డులో 20 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు, మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ గారు. అనంతరం గండి మైసమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించి, వార్డు లో సందర్శించి స్థానిక ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణం లో అన్ని వైపులా రహదారులు అభివృద్ధి. పట్టణం లో ఒక్కో వార్డు లో 1 కోటి నిధులతో అభివృద్ధి చేపట్టడం జరిగింది కొత్తవాడ పాఠశాల లో సైన్స్ ల్యాబ్ కు నిదులు మంజూరు అయ్యాయి. జగిత్యాల మహిళా డిగ్రీ కళాశాల 5 కోట్ల నిదులు మంజూరు అయ్యాయి. స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా కండ్లపల్లి చేరువు కలుషితం కాకుండా 2 కోట్ల 60 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. అమృత్ కార్యక్రమం లో భాగంగా ప్రతి ఇంటికి త్రాగు నీరు సౌకర్యం. హనుమాన్ వాడ, పోచమ్మ వాడ కు 10 లక్షల లీటర్ల నీటి ట్యాంక్ మంజూరు అయింది కొంత స్టల సమస్య వల్ల ఆలస్యం అయింది, అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. రాష్ట్రం లో ఎక్కడా లేని విధంగా డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం. ఇళ్లులేని స్థలం ఉన్న నిరుపేదలకు అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తాం. అన్ని వర్గాల ప్రజల అభివ్రుది సంక్షేమం కోసం కృషి చేస్తా జగిత్యాల పట్టణం లో 100 కోట్ల నిధులకు ప్రతిపాదనలు పంపడం జరిగింది అని, సానుకూలంగా స్పందించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు అన్నారు. రాజకీయం ఎన్నికల వరకే అని అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి, స్థానిక కౌన్సిలర్ కోరే గంగమల్లు, దయాల శంకర్, బాలే శంకర్, గంగం వేణు, కచ్చు లత, పుల్ల మల్లయ్య, కౌన్సిలర్ లు, వార్డు నాయకులు, మహిళలు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

డిప్యూటీ తాసిల్దార్ జ్యోతి
వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ మున్సిపల్ పరిధిలో గృహ, వాణిజ్య, ఇతర నిర్మాణ అవసరాల నిమిత్తం వారానికి రెండు నుండి మూడు రోజులపాటు మూలవాగు నుండి ఇసుక తరలింపుకు అనుమతులు ఇస్తున్న నేపథ్యంలో ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని వేములవాడ డిప్యూటీ తహశీల్దార్ రజిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు కేటాయించిన సమయంలోనే ఇసుకను తరలించాలని, సమయానికి ముందు గానీ, సమయం ముగిసిన తర్వాత గాని ఇసుకను తరలిస్తే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## చైతన్య స్కూల్లో బహుమతుల ప్రధానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పాఠశాల తల్లిదండ్రుల కోసం లూసిడా హ్యాండ్‌రైటింగ్ బహుమతుల ప్రదానం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించారు : క్రాంతి జ్యోతి సావిత్రీబాయి ఫూలే జయంతి సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు పాఠశాల 1 నుండి 5 తరగతుల విద్యార్థుల తల్లిదండ్రులను విద్యా కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేటట్లు ప్రోత్సహించటం, క్రాంతి జ్యోతి సావిత్రీబాయి ఫూలే విద్యాప్రముఖత తెలపడంసావిత్రీబాయి ఫూలే జయంతి సందర్భంగా శ్రీ చైతన్య టెక్నో పాఠశాల, జగిత్యాల్ బ్రాంచ్ 1 తల్లిదండ్రుల కోసం ప్రత్యేక హ్యాండ్‌రైటింగ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో లూసిడా హ్యాండ్‌రైటింగ్ పై శిక్షణ ఇచ్చి, ఆన్‌లైన్‌లో జూమ్ ప్లాట్‌ఫారమ్ ద్వారా పాఠశాల ప్రాథమిక ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టారు. పాల్గొన్నవారు. మొత్తం పాల్గొన్న తల్లిదండ్రులు: 96 మంది బహుమతులు పొందినవారు: 15 మంది పాఠశాల ప్రాథమిక ఉపాధ్యాయుల (1 నుండి 5 తరగతులు) పర్యవేక్షణలో తల్లిదండ్రులకు శిక్షణ ఇచ్చారు ఆన్‌లైన్‌లో విశ్లేషణాత్మక పాఠాలు మరియు సాధన సెషన్లు నిర్వహించారు.

## అర్హులైన జర్నలిస్టులు సభ్యత్వ నమోదు చేసుకోవాలి

### టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె సురేంద్ర కుమార్

జగిత్యా ల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ లో శనివారం సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె ఐజె యు జగిత్యాల జిల్లా శాఖ సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జె సురేంద్ర కుమార్ ప్రారంభించారు ఈ సందర్భంగా సురేంద్ర కుమార్ మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులు మాత్రమే సభ్యత్వం తీసు కోవాలన్నారు జగిత్యాల జిల్లాలోని అన్ని మండలాల్లో త్వరితగతిన సభ్యత్వాలు జగిత్యాల జిల్లాలోని మండలాల ప్రెస్ క్లబ్ బాద్యులు సభ్యత్వ నమోదు పూర్తి చేసి జిల్లా కార్యాలయంలోఅప్పగించాలన్నారు సభ్యత్వాలు పూర్తయిన తర్వాత జిల్లా శాఖ ఎన్నికలప్రక్రియమొదలవుతుందన్నారు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు కార్యదర్శి ప్రదీప్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి అనుబంధ సంఘాల రాష్ట్ర సభ్యులు టీవీ సూర్యం, ఆదిల్ తోపాటు జిల్లాలోని ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు

# కెసిఆర్ రాజ్యంలో గుట్టలు కూడా పట్టాలయ్యాయి

- అక్రమనకు గురైన భూముల కోసం సీనియర్ ఐపీఎస్ అధికారులతో రెవెన్యూ సిట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్
- మండేపల్లిలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను పరిశీలించి మాట్లాడిన సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి



తంగళ్ళపల్లి,జనవరి 4,ప్రభాతవార్త: కెసిఆర్ రాజ్యంలో గుట్టలు కూడా పట్టాలయ్యాయని, ధరణి పోర్టల్ వైరస్ లాంటిదని సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి అన్నారు.ఆక్రమణకు గురైన భూముల కోసం సీనియర్ ఐపీఎస్ అధికారులతో రెవెన్యూ సిట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.ఈ మేరకు తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను పరిశీలించి మాట్లాడారు.సిరిసిల్లలో సుమారు 6 నుంచి 7 వేల ఎకరాల భూములు అన్యాక్రాంతమయ్యాయి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.భూమి అనేది వ్యాపార వస్తువు లాగా తయారయ్యిందన్నారు.గతంలో భూస్వాముల చేతిలో భూములు వుంటే,ఇప్పుడు రియాల్టర్ల చేతిలో భూములు ఉన్నాయన్నారు.పేదవాళ్ళే బతుకులు మాత్రం చితికి పోతూనే ఉన్నాయన్నారు. దున్నేవాడిదే భూమి అని,వెట్టి చాకిరి రద్దు చేయాలన్నది,దొరల భూముల్లో జెండాల పాతి పేదలకు భూములు పంచింది సిపిఐ పార్టీ అని పేర్కొన్నారు.ప్రభుత్వాలు మారుతున్న రకరకాలు చట్టాలు వచ్చిన పేదల బతుకు తీరు మాత్రం మారడం లేదని బాధపడ్డారు.రాష్ట్రంలో భూములను సర్వే నెంబర్ల వారీగా సమగ్ర సర్వే జరగాలని కేసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు సూచించాం కానీ పట్టించుకోలేదు అని తెలిపారు.మోకా మీద కాస్తులో ఉన్నవారికి,పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కోరాం అది జరగలేదన్నారు. పేదల నోట్ల కొట్టి కేటీఆర్ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు,అనుచర వర్గానికి పట్టాలు ఇప్పించుకున్నారని మండిపడ్డారు. సిరిసిల్లలో భూముల కబ్జా అంశాన్ని ప్రభుత్వానికి సీరియస్ నివేదిక ఇస్తామని వెల్లడించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా సర్వే నెంబర్ల వారిగా సమగ్ర సర్వే చేయాల్సిందే అని పేర్కొన్నారు. పాసుబుక్కులు ఉన్న వాళ్ళ భూములను వేరే వాళ్ళకి ఇవ్వడం అంటే చట్టాలను దిక్కరించడమే అని తప్పు పట్టారు. ఈ పదేళ్ల కాలంలో పట్టాలు ఆయన వాటిపై సమగ్ర విచారణ చేపట్టి,అక్రమంగా పట్టాలు చేసుకున్న వారిపై క్రిమినల్ కేసులతోపాటు రైతుబంధు రికవరీ చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి లకు చట్టపరమైన చర్యలు చేపట్టేలా,భవిష్యత్తులో భూములు అన్యాక్రాంతం కాకుండా చూసేలా లేఖ రాస్తామన్నారు.కేసిఆర్, కేటీఆర్లకు పేద వాళ్ళకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం చేతకాలే కానీ వేలకోట్ల భూములను మాత్రం కొల్లగొట్టడం చేతనైందన్నారు.పేదల అట్టడుగు వర్గాల పక్షాన సిపిఐ పార్టీ అండగా నిలబడి పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తుందని తెలిపారు.ఈయన వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంతం రవి,సిపిఐ మండల కార్యదర్శి సోమ నాగరాజు, మండల నాయకులు సిరిసిల్ల లింగం తదితరులు ఉన్నారు..

## శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:



సిరిసిల్ల పట్టణంలోని శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఎనిమిదో తరగతి 8వ తరగతి 9వ తరగతి విద్యార్థులు శనివారం బాబు జగ్జీవన్ రామ్ అగ్రికల్చర్ యూనివర్సిటీ అండ్ కాలేజ్ సందర్శించారు . యూనివర్సిటీలో ఉన్న వివిధ రకాల వ్యవసాయ పరిశోధనలను ప్రొఫెసర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు . వ్యవసాయంలో కొత్త టెక్నాలజీ నూతన పరిశోధనలను నూతన వంగడాలను విద్యార్థులు పరిశీలించారు. కాలేజీ ప్రిన్సిపల్ జి శ్రీదేవి విద్యార్థులకు వివరించారు . ఫీల్డ్ ట్రిప్స్ ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జి డెవలప్ అవుతుందని ప్రిన్సిపల్ రాజు రెడ్డి తెలిపారు .పాఠశాల అకాడమిక్ ఇన్చార్జ్ షాహిద్, ప్రణవి ,రజిని ,వెంకన్న , నవీన్ ,రాజు పాల్గొన్నారు

## టిడిపికి మళ్లీ పూర్వ వైభవం

**కరీంనగర్ టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి**



గంభీరావుపేట, ప్రభాతవార్తటిడిపికి మళ్లీ పూర్వ వైభవం రానున్నట్లు కరీంనగర్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల టిడిపి అధ్యక్షులు చేపూరి ప్రభాకర్ అధ్యక్షతన సిరిసిల్ల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ అవునూరి దయాకర్ రావు సమక్షంలో శనివారం గంభీరావుపేట మండలానికి చెందిన పలువురు బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు వారి సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా టిడిపికి పూర్వవైభవం తీసుకురావడానికి కృషి చేసినట్లు తెలిపారు. త్వరలో మండల వ్యాప్తంగా పార్టీ సమావేశాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ కు చెందిన రాగిశెట్టి నారాయణ, ఇబాదుల్లా ఖాన్, శ్రీ గాద గణేష్, రవి, జల్ల బాదయ్య, రాజనర్సు లతోపాటు పలువురు టిడిపిలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## 12వ వార్డు అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



పట్టణంలోని 12వ వార్డు అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడు నర్మెట లక్ష్మన్,ఉపాధ్యక్షులు నర్మెట అశోక్ , ప్రధాన కార్యదర్శి కత్తెరపాక రాజు, కోశాధికారి కత్తెరపాక సంతోష్ , సలహాదారుడు నర్మెట రాజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పలువురు నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు

## కళాశాల విద్యార్థులకు వైద్యపరీక్షలు

ప్రభాతవార్త,ఇల్లంతకుంట:

మండల కేంద్రములో నున్న ప్రభుత్వ కళాశాలలో రాష్ట్రీయ స్వస్థ్య కార్యక్రమము లో భాగంగా 240 మంది విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ వైద్యులు డా ప్రమోద (యం.జి) ఆధ్వర్యములో ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.దీనిలో భాగముగా బాలికలందరికి రక్త పరీక్షలు నిర్వహించి, ర క్తహీనత (హీమోగ్లోబిన్ తక్కువ) ఉన్న పిల్లలను గుర్తించి మందులు పంపిణీ చేశారు . పోషకాహారలోపం వల్ల కలిగే అనారోగ్య సమస్యల గురించి వివరించారు. విద్యార్థులందరికి కన్ను, గొంతు, చెవి సంబంధిత పరీక్షలు నిర్వహించి, వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి తగు సూచనలు చేశారు. విద్యార్థులందరినిఖి ఇతర ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకొని, అవసరమైన వారికి తగు సూచనలు అందజేశారు. బాలికలందరూ తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరచాలనీ, తెలుపుతూ హీమో గ్లోబిన్ తక్కువ ఉన్న పిల్లలకు ఒక నెలకు సరిపడే మందులు అంతరము తర్వాత స్థానిక ఆరోగ్య కేంద్రమును సందర్శించి అవసరమైన వైద్య సహాయం పొందవచ్చునని విద్యార్థులకు చెలియజేశారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపల్ కా సదేవరాజం మరియు సిబ్బంది, ఫార్మాసిస్ట్ అర్చన, రేణుక , ప్రియ నఆశా కార్యకర్తలు లక్ష్మి, జి.లక్ష్మి పాల్గొన్నారు.






## జాతీయ మహాసభలను విజయవంతం చేయండి

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



మండలంలోని పొత్తూరులో జాతీయ మహాసభలకు సంబంధించిన కరపత్రాలను జాతీయ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ శనివారం ఆవిష్కరించారు.జనవరి 5,6,7 తేదీలలో హైదరాబాద్లో జరుపతలపెట్టిన ఎ ఐ డి ఆర్ ఎం,జాతీయ మహాసభలకు జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి దళితులు పెద్ద ఎత్తున హాజరై సభలను విజయవంతం చేయాలని కోరారు.కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాకే దళితుల పై దాడులు హత్యలు , అత్యాచారాలు మరింతగా పెరిగిపో యాయని అన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా,బిఆర్ అంబేద్కర్ నుద్దేశించి కించపరుస్తూ మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అమిత్ షా తక్షణమే దేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను,ఆరు గ్యారంటీ లను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాండ్ర సదానందం, సముద్రాల రవి,కన్నె రాజు,వి.సత్తయ్య, కోల వెంకన్న,రాగటి శ్రీకాంత్, జి.శేఖర్ లు తదితరులు పాల్గొన్నారు.

## అంధకారంలో గ్రామం


తంగళ్ళపల్లి,జనవరి 4,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామ పరిధిలోని సారంపల్లి ప్లాట్స్ కాలనీలో వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని రైజింగ్ స్టార్ యూత్ సభ్యులు గ్రామపంచాయతీ కారోబార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైజింగ్ స్టార్ యూత్ అధ్యక్షులు శ్రీరాముల రమేష్ చంద్ర మాట్లాడుతూ కార్మిక నిలయం అయినటువంటి ఇందిరమ్మ కాలనీ సారంపల్లి ప్లాట్స్ కాలనీలో గత కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదని,దీంతో గ్రామంలో చిమ్మని చీకటి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.చీకటి గా ఉండడంతో విషపూరిత పాములు,తేళ్ళ బారిన ప్రజలు పడి ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు.ప్రజల క్షేమం దృష్టిలో పెట్టుకొని వెంటనే స్ట్రీట్ లైట్ లు వెలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కొండి వేణు,సారంపూర్ వినయ్,వంగ శ్రావణ్,సారంపూర్ ప్రశాంత్,ఎండి సల్మాన్ ఖాన్, రమేష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

తంగళ్ళపల్లి,జనవరి 4,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం మండేపల్లె గ్రామంలో నెల రోజుల క్రితం ఆర్థిక ఇబ్బందులతో ఆత్మ హత్య చేసుకున్న షమీం కుటుంబానికి దాతలు నుండి సేకరించిన విరాళాలు 47 వేల 600 రూపాయల మొత్తాన్ని షమీం కూతురు పేరు మీద ఫిక్స్ చేసి డిపాజిట్ బాండ్ ను మాజీ ఎంపీటీసీ బుస్స స్వప్న లింగం,కృష్ణారెడ్డి,నేమూరి రాము లు ఆయన కుటుంబ సభ్యులకి అందజేశారు.ఈ సందర్భంగా సాయం అందించిన దాతలకు షమీం కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు..

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

## కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి



**తిమ్మాపూర్, ప్రభాతవార్త :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సత్తా చాటేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలంతా కలిసి కట్టుగా కృషి చేయాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపు నిచ్చారు. శనివారం బెజ్జంకి మండలకేంద్రంలోని సత్యార్జున గార్డెన్ లో నిర్వహించిన మండల కాంగ్రెస్ ముఖ్యనాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలను తేలికగా తీసుకోవద్దని, గెలుపు లక్ష్యంగా అందరం కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు మరింత చేరువ కావాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాల్సిన బాధ్యతను ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. గత పదేళ్ల లో కేసీఆర్ సాగించిన నిరంకుశ పాలన, ఏడాదిగా రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రజా పాలన గురించి, పాలనలో తేడాలు గురించి వివరిస్తూ ప్రజలకు అవగాహన కలిగించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో కేసీఆర్ నిరంకుశ పాలన సాగించారని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాకనే రాష్ట్రంలో ప్రజల అభీష్టానికి అనుగుణంగా ప్రజాపాలన సాగుతున్నదన్నారు. గత ప్రభుత్వం 200, 300 ఎకరాలు ఉన్న బడా రైతులకు కూడా రైతు బంధు ఇచ్చి ఈ పథకాన్ని దుర్వినియోగపర్చిందని ఎమ్మెల్యే విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అలా కాకుండా అర్హులైన రైతు లు మాత్రమే అందిస్తుందన్నారు. సంక్షేమ పథకాలు నిజమై నిరుపేదకు అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి సంక్షేమ పథకాలు శరవేగంగా అమలుకు నోచుకుంటున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి గుర్తు చేశారు. పదేళ్లలో గత ప్రభుత్వం చేయలేని పనులకు ఈ ప్రభుత్వం 11 నెలల్లోనే చేయగలిగిందన్నారు. ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వానికి నాలుగేళ్ల గడువుందని, ఇచ్చిన హామీలన్నింటి పూర్తిస్థాయిలో అమలు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలిచ్చిన ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ కే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. అందరికీ ఆరోగ్యం, ప్రతి పేదకు ఇల్లు అందించే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని ఆయన చెప్పారు. గత ప్రభుత్వం విద్య,వైద్య రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఎమ్మెల్యే కవ్వంపల్లి విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనను మర్చిపోయింద ని, బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాల లు అనేకం అద్దె భవనాల్లో అరకొర వసతుల నడుమ కొనసాగుతున్నా వాటి సొంత భవనాలు నిర్మించాలన్న సోయి కేసీఆర్ ప్రభుత్వానికి లేకుండా పో యిందని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన రంగా లపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించి వాటి అభివృద్ధి పాటుపడుతోంద న్నారు. మానకొండూర్ నియోజకవర్గంలోని అనేక ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలను సందర్శించినప్పుడు సమస్యలు తెలుసుకొని మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేసినట్టు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వివరించారు. పదేళ్లలో మెస్ చార్జీలు పెంచకపోవడం వల్ల హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొన్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెనువెంటనే మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపుకోసం అనుసరించాల్సిన వ్యూహాలు,పార్టీ బలోపేతం తదితర అంశాలపై పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మండల పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అక్కరవేణి పోచయ్య ముదిరా జ్, ఎఎంసీ వైస్ చైర్మన్ చిలువేరి శ్రీనివాస్ రెడ్డి,పార్టీ నాయకులు డాక్టర్ పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, నర్సయ్య, శ్రావణ్ కుమార్ , శ్రీకాంత్,సాదిక్, పులి శరత్ కుమార్, గుగ్గిళ్ల శ్రీనివాస్, జెల్ల ప్రభాకర్, మధుకర్ రెడ్డి, సందీప్,చెప్యాల శ్రీనివాస్, పర్వ సంతోష్, ఎండీ జహంగీర్ పాల్గొన్నారు.

# విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయుడు... భయంతో పాపకు జ్వరం..



**మానకొండూర్ ప్రభాతవార్త :** క్రమశిక్షణ పేరుతో పోచంపల్లి ఆదర్శ పాఠశాలలో విద్యార్థిని చితకబాదిన సంఘటన మండల ప్రజలు మరవకముందే మాన కొండూర్ మండలం వేగురుపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న రెండో తరగతి విద్యార్థిని ఆ పాఠశాల ఉపాధ్యాయుడు క్రమశిక్షణ పేరుతో చితక బాధడంతో భయంతో పాపకు జ్వరం వచ్చి అనారోగ్యానికి గురైన సంఘటన వెలుగు చూసింది. బాధిత విద్యార్థి తల్లిదండ్రులు,గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వేగురుపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల( ఎస్సీ ) కాలనీలో పనిచేసే ప్రభుత్వ ఉపాధ్యాయుడు జగన్ రెడ్డి విద్యార్థులను క్రమశిక్షణ పేరుతో ఐదుగురు విద్యార్థులను ఇష్టం వచ్చినట్లుగా శనివారం దండించాడు. కోపంతో ఉద్రేకాన్ని కి లోనైన ఉపాధ్యాయుడు ఓ బాబును తన్నినాడని తల్లిదండ్రులకు పిల్లలే చెప్పినట్లు తెలిపారు. అయిదుగురు విద్యార్థుల్లోని ఒక పాప పాఠశాల నుండి భయోందలనతో ఏడుస్తూ ఇంటికి చేరుకుంది. ఆ పాప తల్లిదండ్రులు ఏమైందని అడగగా సార్ కొట్టాడు అమ్మ అంటూ ఏడ్చుకుంటూ డ్రెస్ విప్పి చూపించింది. పాప వీపుపై, ముఖ భాగం పై గాయాలను చూసిన తల్లిదండ్రులు ఆగ్రహానికి గురై మండల విద్యాధికారికి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేస్తూ ఉపాధ్యాయుడు పై చర్యలు తీసుకోవాలని, లేనియెడల మా పిల్లలను పాఠశాలకు పంపించమని ఆరోపించారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ప్రతిరోజు ఇష్టం వచ్చిన సమయంలో బడికి వస్తూ పాఠశాల సమయంలో మధ్యలోనే బయటికి వెళుతూ ఉంటాడని, అంతేకాకుండా మద్యం సేవించి పాఠశాలకు వస్తున్నాడని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈరోజు కూడా పాఠశాలకు మధ్యాహ్నం బయటకు వెళ్లి వచ్చి తర్వాతనే పిల్లలను దండించాడని జరిగిన సంఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు మండల విద్యాధికారికి ఫిర్యాదు చేపట్టారు. మండల విద్యాధికారికి విద్యార్థి తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో పాఠశాల ఉపాధ్యాయుడు కాలనీలోని ఓ పెద్దమనిషి ద్వారా ఫిర్యాదు వెనకకు తీసుకోవాలని బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నాడు. పాఠశాలలో జరిగిన సంఘటనపై మండల విద్యాధికారి మధుసూదనా చారిని వివరణ కోరగా విద్యార్థి తల్లిదండ్రులు ఉపాధ్యాయుడిపై ఫిర్యాదు చేశారని సంఘటనపై పూర్తి విచారణ చేపట్టి జిల్లా అధికారులకు నివేదిక అందిస్తామని ఎంఈఓ ప్రభాతవార్తకు తెలిపారు. పోచంపల్లి ఆదర్శ పాఠశాల లో విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయులపై జిల్లా విద్యాధికారి నేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, పాఠశాల ఉపాధ్యాయుడిపై విద్యాధికారులు చర్యలు తీసుకునేనా.. లేదా విచారణ పేరుతో ఎన్ని రోజులు వేచి చూడాల్సిందో...

## డ్రైనేజ్ క్లీనింగ్ పనులను పరిశీలించిన కమీషనర్



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**కరీంనగర్ నగర పాలక సంస్థను యూజ్డ్ ఫ్రీ నగరంగా మార్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని నగర పాలక సంస్థ కమీషనర్ చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్, ప్రజారోగ్యశాఖ సమన్వయంతో అమృత్ పథకం కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఇన్ సెక్షన్ ఛాంబర్స్ శుభ్రత పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. కంకమ్మతోట ప్రాంతంలో కొనసాగుతున్న క్లీనింగ్ పనులను కమిషనర్ తనిఖీ చేశారు.

## వార్డు ఆఫీసర్లు మెరుగైన సేవలందించాలి: కమీషనర్



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :** వార్డు ఆఫీసర్లుగా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థలో ఇటీవల వార్డు ఆఫీసర్లుగా నియామకమైన శిక్షణ పూర్తి చేసిన ధికారులతో శనివారం నరోజున నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో సమావేశాన్ని నిర్వహించారు. శిక్షణ పూర్తి చేసుకున్న నూతన ఉద్యోగులకు 60 వార్డుల్లో ధి నిర్వాహణ బధ్యతలు అప్పగించారు. విధి విధానాలు, చేపట్టాల్సిన బాధ్యతలపై దిశానిర్దేశం చేశారు.

## ఫామ్ హౌస్ ముందు కవిత దీక్ష చేపట్టాలి

### బీసీల రిజర్వేషన్ పేరిట కొత్త డ్రామాలు

### కాంగ్రెస్ నాయకుడు రాజేందర్ రావు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** నాడు అధికారంలో ఉండగా ఎవరికి చెప్పా పెట్టకుండా స్థానిక సంస్థల్లో 33 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్ ను 23 శాతానికి తగ్గించి బీసీలను మోసం చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఎమ్మెల్సీ కవిత పోరాటం చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బీసీలకు అన్యాయం చేసినందుకు కెసిఆర్ ఫామ్ హౌస్ ముందు కవిత దీక్ష చేయాలని సూచించారు. శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ లో వారి కుటుంబం మధ్య ఉన్న కాంపిటీషన్ ను తట్టుకునేందుకే ఎమ్మెల్సీ కవిత బీసీల రిజర్వేషన్ పేరిట కొత్త డ్రామాలు ప్రారంభించిందని మండిపడ్డారు. కడుపులో బీసీలపై కోపం పెట్టుకొని బయటకు పోరాటం చేస్తున్నానని ప్రగల్భాలు పలుకు తున్నదని ఆరోపించారు. బీసీలపై ప్రేమ ఉంటే గత పది ఏళ్ల కాలంలో వారి రిజర్వేషన్ 42 పెంచాలని ఎందుకు ప్రశ్నించలేదన్నారు.అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారం కోల్పోవడంతో మరో మాట మాట్లాడడం బీఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందన్నారు. 10 ఏండ్ల కాలంలో బీసీలకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపులో సరైన న్యాయం చేయలేదని, అన్ని ఎన్నికల్లోనూ వారిని మోసం చేశారని మండిపడ్డారు. బీసీలకు సరిగా టికెట్లు కేటాయించేందుకు నాడు కవిత ఎందుకు కృషి చేయలేకపోయిందని ప్రశ్నించారు. బీసీలను అన్ని రంగాల్లో అనగదొక్కింది బీఆర్ఎస్ పార్టీయేనని, కాంగ్రెస్ ప్రభుత్వం పై విషయం చిమ్మడం సరైంది కాదని హితవు పలికారు. 2014 ఎన్నికల్లో తెలంగాణలో 119 స్థానాలు ఉండగా, బీఆర్ఎస్ నుంచి కేవలం 28 స్థానాల్లో బీసీ అభ్యర్థులకు ఎమ్మెల్యే టికెట్లు అందించారని తెలిపారు. 28 మంది అభ్యర్థులకు టికెట్లు ఇస్తే 14 మంది అభ్యర్థులు గెలిచారన్నారు. అదేవిధంగా 2018 ఎన్నికల్లో 24 మంది బీసీ అభ్యర్థులకు ఎమ్మెల్యే టికెట్లు కేటాయిస్తే 19 మంది గెలిచారని స్పష్టం చేశారు. 2014 పార్లమెంట్ ఎన్నికల్లో 17 స్థానాల్లో కేవలం రెండు స్థానాలు బీసీలకు కేటాయించారని, రెండు స్థానాల్లో అభ్యర్థులు విజయం సాధించారన్నారు. 2019లో కేవలం ముగ్గురు బీసీ అభ్యర్థులకు టికెట్లు కేటాయిస్తే ఒక స్థానంలో విజయం సాధించారని చెప్పారు. గత సంవత్సరం 2024లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఓడిపోతారను ముందే తెలుసుకొని ఆరుగురు అభ్యర్థులకు ఎంపీ టికెట్లు ఇచ్చారని తెలిపారు. ఆరు స్థానాల్లో అభ్యర్థులంతా ఓడిపోయారని, బీసీ అభ్యర్థులను మోసం చేసిన చరిత్ర కెసిఆర్ ,కేటీఆర్, హరీష్ రావుదని ఆరోపించారు. బిజెపితో పార్లమెంట్ ఎన్నికల్లో కుమ్మక్కై బీసీ అభ్యర్థులకు వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లోను బీసీలకు సరిగా టికెట్లు కేటాయించలేదని ఆరోపించారు.

# అంధులు దృఢ సంకల్పంతో ముందుకు సాగాలి

- కలెక్టర్ పమేలా సత్పతి
-లూయిస్ బ్రెయిలీకి ఘన నివాళి





కరీంనగర్,ప్రభాతవార్త: కంటిచూపు లేదని అంధులు బాధపడొద్దని, దృఢసంకల్పంతో చదువుకుని ఉన్నత స్థానాల్లో రాణించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శనివారం లూయిస్ బ్రెయిలీ జయంతి పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శాతవాహన యూనివర్సిటీ వద్ద ఉన్న లూయిస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్యాలెండర్ ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. పలువురు అంధులైన ఉద్యోగులను సన్మానించారు. అనంతరం మహిళా, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల శాఖ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. అంధులు అంటే సానుభూతి చూపకుండా చేయూతనందించాలని పిలుపుని చ్చారు. అనంతరం ఇటీవల అంధుల పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించారు. అందుల సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు రాజయ్య అంధులైన విద్యార్థులకు నోట్ బుక్ లు అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, డీ ఎంహెచ్ ఓ వెంకటరమణ, డీ డబ్ల్యుఓ సరస్వతి, ఎంసీహెచ్ పీ సనా జువేరియా, లైన్స్ క్లబ్ కరీంనగర్ అధ్యక్షుడు శరత్ కృష్ణ, క్లబ్ సభ్యులు, అందుల సంఘం అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హార్ట్ స్ట్రోక్‌తో బీఆర్ఎస్ సీనియర్ లీడర్ మృతి

## నివాళ్ళు అర్పించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



చిగురుమామిడి, ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమకారుడు చిగురుమామిడి మండల బీ ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, పార్టీ సీనియర్ నాయకులు మంకు శ్రీనివాస్ రెడ్డి (45) శనివారం రోజున నవాబుపేట గ్రామంలో తెల్లవారుజామున వారి గృహం లో హార్ట్ స్ట్రోక్ తో మరణించిన విషయం తెలిసిన వెంటనే హుస్నాబాద్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ గ్రామాన్ని చేరుకొని మృత దేహం పై పార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. అనంతరం వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు,వారి ఆత్మ కి శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్టీ అభివృద్ధికోసం కృషి చేసిన మంకు శ్రీనివాసరెడ్డి గారి మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు మామిడి అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకట రమణరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి బేతి రాజిరె డ్డి,రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యు డు సాంబారి కొము రయ్య, రైతు సమ న్వయ సమితి మా జీ మండల అధ్యక్షు లు పెనుకుల తిరుపతి, మాజీ మండల అధ్యక్షులు కృష్ణమాచారి, యూత్ అధ్యక్షులు తాటికొండ సందీప్ రెడ్డి,బీసీ సెల్ అధ్యక్షులు అనుమాండ్ల సత్యనారాయణ, విద్యార్థి నాయకుడు బోయిని మనోజ్,గ్రామశాఖ అధ్యక్షులు సంపత్ రెడ్డి, వేణు, నారాయణ,మాజీ సర్పంచ్ లు ముప్పిడి నర్సింహా రెడ్డి, బోయిని శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు వారి వెంట ఉన్నారు.

# అల్ఫోర్స్‌లో ఒలంపియాడ్ శిక్షణ ప్రారంభం

- విద్యార్థులు పోటీ పరీక్షల పట్ల అవగాహన ఉండాలి
- కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త: విద్యార్థులు పోటీ పరీక్షల పట్ల అవగాహన ఉండాలని కలెక్టర్ పమెల సత్పతి అన్నారు.శనివారం కొత్తపల్లి అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో విద్యార్థుల ఒలంపియాడ్ శిక్షణ కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్,జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రావు,అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పోటి ప్రపంచంలో వివిధ పోటీ పరీక్షల పట్ల చక్కటి అవగాహన ఉండాలన్నారు. వాటిని విశ్లేషించి వాటిలోని విషయాలను సమగ్రంగా ఆలోచించి పోటీ పరీక్షల్లో పాల్గొనాలని, విజయం సాధించాలని చెప్పారు. భారతదేశ వివిధ పోటీ పరీక్షల నిర్వహణకు, కేంద్రాలకు నిలయమని, చాలామంది విద్యావంతులు ఉన్నారని తెలిపారు.మేధావులు పుట్టినటువంటి ప్రదేశం భారతదేశం అని గర్వంగా చెప్పచ్చని వారు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థమై నేడు అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి ప్రత్యేక సౌజన్యంతో విద్యార్థులకు సైన్స్, మ్యాథ్ లో రాణించడానికి, ఖ్యాతి గడించడానికి ప్రముఖ పోటీ పరీక్షల సంస్థలతో ఒప్పందం కుదుర్చుకొని ఫౌండేషన్ ఇస్తున్నామని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని అంశాలలో పట్టు సాధించి విజయం వైపు అడుగులు వేయాలని కోరారు. ఈ ఫౌండేషన్ ను బయట పొందాలనుకున్న వారు డబ్బులు వెచ్చించాల్సి ఉదేన్నారు. వారు ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా కోచింగ్ అందించడం చాలా గొప్ప విషయమన్నారు. విద్యాసంస్థల్లో క్రమశిక్షణ,నాణ్యత పరంగా చాలా మంచి పేరు ఉందని చెప్పారు.ఈ కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ హితానికై నిర్విరామంగా కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ ను, విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అత్యున్నత శిఖరాలను అధిరోహించే విధంగా, కోర్సులో నైపుణ్యం పొందిన ఉపాధ్యాయులుచే అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థులకు కోచింగ్ అందించడం జరుగుతుందన్నారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో విద్యార్థులకు అన్ని కోణాలలో విషయాలను నేర్పించడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో కోచింగ్ సమన్వయకర్త అశోక్ రెడ్డి, నాణ్యత సమన్వయకర్త, జైపాల్ రెడ్డి , జిల్లా సైన్స్ అధికారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## అద్వితి స్కూల్ విద్యార్థినికి స్వర్ణ పతకం



కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కరీంనగర్ అద్వితి ఇంటర్నేషనల్ స్కూల్ 5వ తరగతి విద్యార్థిని కె. లస్యా విజయవాడలో నిర్వహిం చిన ప్రతిష్ఠాత్మక శ్రీమద్భగవద్గీత పారాయణ పోటీలో స్వర్ణ పతకం,సర్టిఫికేట్ సాధించిందని స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ అనుదీప్ సాగని తెలిపారు.. ఈ అసాధారణ విజయం ఆమె అంకి తభావం, భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వంపై ఆమె లోతైన గౌరవాన్ని ప్రతిబింబి స్తోందన్నారు..శనివారం పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అనుదీప్ సాగని, లస్యా శ్రీ విజయాన్ని ప్రశంసిస్తూ ఆమెకు అభినందనలు తెలియజేశారు. ప్రిన్సిపల్ మధురి స్వేత లస్యా శ్రీ ప్రతిభ, పట్టుదలపై ప్రశంసలు కురిపించారు. లస్యా శ్రీ ప్రతిభను అభివృద్ధి చేసి, బలమైన విలువలను అందించినందుకు ఆమె తల్లిదండ్రుల మద్దతు,కృషి వారి ప్రోత్సాహం, మార్గదర్శకం ఈ విజయానికి కీలకంగా నిలిచాయన్నారు.

## మృతుల కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి



మానకొండూర్, ప్రభాతవార్త : మండల పరిధిలోని వన్నారం గ్రామా మాజీ సర్పంచ్ పోలాడి రామారావు ఇటీవల మృతి చెందారు. మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు మాజీ సర్పంచ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే గంగిపల్లి గ్రామంలో బండ సంపత్ రెడ్డి తల్లి రాధమ్మ మృతి చెందింది. అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే రసమయి, జీవి రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్, రామంచ గోపాల్ రెడ్డి, పోలాడి రామారావు, జనగామ దేవేంద్రరావు, బాకారపు రాములు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు..

## వార్త 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

తిమ్మాపూర్, ప్రభాత వార్త : కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్ వార్త యూనిట్ కార్యాలయంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అజయ్ కుమార్ చేతుల మీదుగా వార్త 2025 క్యాలెండర్ ను శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో బోనగాని యాదగిరి, సదానందం, రమేష్, కర్ణాకర్, బాబు, రవికుమార్, రమేష్,రాజు, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ఓసి, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలో ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స నిమిత్తం తెలంగాణ ప్రభుత్వానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు వద్ద దరఖాస్తు చేసుకోగా వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నుండి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో చెక్కులు రావడం జరిగింది. మండలంలోని బేతిగల్ గ్రామానికి చెందిన ఉప్పరవేన రంజిత్ కు సిఎంఆర్ఎఫ్ చెక్కు (రూ.18 వేలు), నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఉయ్యాల శ్రీకాంత్ కు సిఎంఆర్ఎఫ్ చెక్కు (రూ. 4,40,000), పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మునిగాల స్వర్ణలత కు ఎల్ఓసి (రూ. 9,00,000) లు రాగ వొడితల ప్రణవ్ బాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు ఎండి. సాహెబ్ హుస్సేన్, నాయకులు ఎక్కటి రఘపాల్ రెడ్డి,



కర్ర తిరుపతి రెడ్డి, జున్నుతుల మధుకర్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, చొక్కా రావు, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పోతరవేన సతీష్, ప్రధాన కార్యదర్శి చింతల హరీష్ రెడ్డి, కంకణాల జగదీశ్ రెడ్డి, బోయిని సాగర్, మధుసూదన్ రెడ్డి, మడ్డి అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ మానవ హక్కుల మండలి ఎన్జీఓ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా కాటిపల్లి రాజు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జాతీయ మానవ హక్కుల మండలి ఎన్జీఓ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా జమ్మికుంట పట్టణానికి చెందిన కాటిపల్లి రాజును నియమిస్తూ ఎన్‌హెచ్ఆర్‌సి (ఎన్జీఓ) జాతీయ అధ్యక్షులు శ్రీనివాస రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కాటిపల్లి రాజు మాట్లాడుతూ... తన నియామకానికి సహకరించిన మానవ హక్కుల మండలి ఎన్జీఓ జాతీయ అధ్యక్షులు అయిలినేని శ్రీనివాస్ రావు, రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారం, నార్త్ జోన్ అధ్యక్షులు కొరిపెల్లి ప్రశాంత్ లకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉన్న నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో మానవ హక్కుల పట్ల చైతన్యం, హక్కుల రక్షణ, సమాచార హక్కు చట్టం సద్వినియోగం చేస్తామని, హక్కుల ఉద్యమంలో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం అయ్యేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తానని ఆయన తెలిపారు.

## జమ్మికుంట అభివృద్ధికి ఎమ్మెల్సీ నిధులు కేటాయించాలని ఎమ్మెల్సీకి వినతి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్సీ కోటా నిధుల నుండి నిధులు మంజూరు చేయించాలని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కు కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న కోరారు. శనివారం హైదరాబాద్ నారాయణగూడ లోని ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ ని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌ని వారి నిధుల నుండి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డు లలో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సానుకూలంగా స్పందించి అభివృద్ధి పనులకు వారి యొక్క ఎమ్మెల్సీ నిధుల నుండి నిధులు మంజూరు



చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండి సలీం, జిల్లా ఓబీసీ సెల్ మాజీ కార్యదర్శి ఎగ్గని శ్రీనివాస్, రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ జాయింట్ కో ఆర్డినేటర్ చిన్నింటి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఉత్తీర్ణత సాధించిన వారికి నగదు అందిస్తా

### -- కాంగ్రెస్ నేత

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని మామిడాల పల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2023 - 24 సంవత్సరంలో పదవ తరగతి లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత పొందిన ఒరుగంటి అంజలి కి రూ. 15000, ద్వితీయ శ్రేణి లో ఉత్తీర్ణత పొందిన ముడికె కుమార స్వామి కి రూ. 7500 నగదుపారితోషికాన్ని అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు చింతల నిర్మల - శ్యామ్ సుందర్ రెడ్డి ల కుమారుడు, కోడలు కిరణ్ రెడ్డి - విష్ణు ప్రియ లు పై విద్యార్థుల ఉన్నత చదువుల కోసం 2025 జనవరి 26న జెండా వందనం రోజున మండల విద్యాధికారి, హెచ్ఎం ల సమక్షంలో అందించనున్నట్లు శనివారం ప్రధానోపాధ్యాయుడికి శ్యామ్ సుందర్ రెడ్డి హామీ ఇచ్చారు.

## ఎల్ఓసి పంపిణీ

### -- పేదలకు అండగా ప్రభుత్వం

### -- హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు పది లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసి లను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

### రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలిజిల్లా హెడ్ క్వార్టర్ లో పిల్లలచే రోడ్డు భద్రతా ప్రమాణాల పై భారీ ర్యాలీగురుకులాలో పిల్లలకు అందించే ఆహార నాణ్యత పై తనిఖీలు నిర్వహించాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు.శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భోనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత వారోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రోడ్డు భద్రత మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా , మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్ బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల సిలబస్ లో కూడా పెట్టేలా చూస్తామని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు దొడ్డ భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, ఆహార సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ, జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రోడ్డు ప్రమాదాలలో 75 డ్రైవర్ తప్పుల వల్ల



జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించవాల్సిన నియమ నిబంధనల పై అవగాహన కల్పించాలని అన్నారు.రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దిని పై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్.ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో,జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ బి.ఎస్ లత,ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ ,ఈఈ పి.ఆర్. రోడ్లు భవనాల శాఖ, రవాణా శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# శరీరం ధృఢంగా ఉంచుకుంటేనే మెరుగ్గా ఆలోచన శక్తి

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.



శరీరం ధృఢంగా ఉంచుకుంటేనే మెరుగ్గా ఆలోచన శక్తి పని చేస్తుందని రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో స్పెషల్ పార్టీ సిబ్బందికి గ్రేహౌండ్స్ తరహా శిక్షణ కోసం శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆర్ఎస్ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అనంతరం మహిళా కమాండ్ పూలబొకే అందించి సిపికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిపి శిక్షన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రేహౌండ్స్ సిబ్బంది వామపక్ష తీవ్ర వాదాన్ని ఎదుర్కొనేందుకు, నక్సలైట్ల ఏరివేతకు వారి శిక్షణ తరహాలో రామగుండం పోలీస్ కమిషనరేట్ స్పెషల్ పార్టీ, క్యూఆర్‌టి సిబ్బందికి ఫిజికల్ ఫిట్‌నెస్, స్క్వాడ్ డ్రిల్, ఆర్మ్స్ డ్రిల్, ఆయుధ వినియోగం, కోల్ నా, జోల్ నా, పార్ట్స్ నేమ్స్, పార్ట్స్ పని తీరు, అడవుల్లో పోరా టంపై ప్రధానంగా బలగాలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఫీల్డ్ క్రాఫ్ట్, మ్యాప్ ఇంట్రడక్షన్, స్కేల్, మ్యాప్ రిఫరెన్స్, నావిగేషన్, కమ్యూనికేషన్, టూల్క్, టాక్టికల్ మూవ్మెంట్, కూంబింగ్, ఇంటెలిజెన్స్ నెట్ వర్క్, అడవుల్లో సంచరిస్తూ మావోల కదలికలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ శిక్షణ సద్వినియోగం చేసుకొని తెలియని విషయాలను శిక్షణ ఇచ్చే వారి వద్ద నుంచి శ్రద్ధగా అడిగి తెలుసుకోవాలని, శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా శిక్షణ సమయంలో అన్ని విభాగాలలో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డ్స్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, ఎఆర్ ఎసిపిలు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, సంపత్, మల్లేశం, ఆర్ఎస్ఐలు, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# యువతకు అనేక హామీలిచ్చి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**– డివైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఓట్ల కోసం తెలంగాణ రాష్ట్ర యువతకు అనేక హామీలను ఇచ్చిన కాంగ్రెస అధికారంలోకి వచ్చాక హామీల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని డివైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ అన్నారు. శనివారం గోదావరిఖని గౌతమీనగర్‌లో భారత ప్రజాతంత్ర యువజన సమాక్య (డివైఎఫ్ఐ) రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాలు రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ అధ్యక్షతన నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అయిదు అంశాల మీద తెలంగాణ రాష్ట్ర యువతకు యూత్ డిక్లరేషన్ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన హామీ కేవలం ఎన్నికల ప్రచారంగా మిగిలిపోయిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే యూత్ డిక్లరేషన్ అమలు చేయాలని ఈ నెల 10న రాష్ట్ర వ్యా ప్తంగా జిల్లా కలెక్టర్ల కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతపై ఉద్యోగ నియామక దర ఖాస్తుపై 18శాతం విధించిన జిఎస్‌టిని ఉపసంహరించుకోవాలని, దేశ వ్యాప్తంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీల అమలుకై డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశాల్లో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు బషీరుద్దీన్, గడ్డం వెంకటేష్, తిరుపతి, శివ వర్మ, తిరుపతి నాయక్, క్రిష్ణ నాయక్, మల్లం మహేష్, జగన్, నాయకులు కె.సాగర్, శ్రావణి, టీకానంద్, మధుక్రిష్ణ, హష్మి, రమేష్, సాంబమూర్తి, ప్రవీణ్, మహేష్, శ్రీను, జి.మహేష్, శివ శంర్, వీరబాబు, శివ కుమార్, క్రిష్ణ, సురేష్ తది తరులున్నారు.

# అవయవాలను మట్టిలో వృథాగా కలిసిపోకుండా దానం చేయండి

**– సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

మరణాంతరం అవయవాలు మట్టిలో వృథాగా కలిసిపోకుండా మరొకరికి దానం చేయాలని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చోడవరపు లింగమూర్తి అన్నారు. సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని మైన్స్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్‌లో శనివారం నేత్ర, శరీర, అవయవ దానాలపై శిక్షణార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణానంతరం కూడా మానవ శరీరాలు సమాజానికి ఎంతో ఉపయోగ పడుతాయని అన్నారు. మరణానంతరం నేత్రదానం వల్ల అంధులైన వారికి చూపు ప్రసాదించవచ్చని, అవయవదానం వల్ల మరికొందరికి పునర్జన్మ ప్రసాదించవచ్చని, శరీర దానం వైద్య కళాశాల విద్యార్థుల విద్యా బోధనకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. శిక్షణ పొందిన 45 మంది యువ ఉద్యోగులు సదాశయ ఆశయానికి సంసిద్ధత ప్రకటించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు వారికి డోనర్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓవర్ మెన్లు మహేష్, సతీష్, ఫౌండేషన్ యైటింక్లయిన్‌కాలనీ పట్టణ అధ్యక్షుడు అనంత రాములు, యోగా టీచర్ బాలన్న పాల్గొన్నారు. నేత్ర అవయవ శరీర దానాలకు ముందుకు వచ్చిన యువకులను వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రవణ్ కుమార్, గౌరవాధ్యక్షులు సాన రామకృష్ణా రెడ్డి, సలహాదారు నూక రమేష్, ప్రచార కార్యదర్శి వాసు, నరహరి అభినందించారు.



# శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికేట్స్

గోదావరిఖని, ప్రభాతవార్త.



గౌతమీ నగర్‌లోని గౌతమీ రూరల్ ట్రస్ట్ ట్రైనింగ్ సెంటర్‌లో 27వ బ్యాచ్‌గా గత మూడు నెలల నుంచి ఉచితంగా శిక్షణ పొందిన మహిళలకు ట్రస్ట్ నిర్వహకురాలు సొమారపు లావణ్య సర్టిఫికేట్స్‌ను శనివారం అందజేశారు. ముందుగా సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి సొమారపు లావణ్య పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సావిత్రి బాయి పూలే జీవితం స్ఫూర్తి దాయకమని, ఆమెను ఆదర్శంగా తీసుకొని మహిళలు ముందుకు సాగాలని, సమాజంలో అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ శిరీష, శ్యామల తదితరులున్నారు.

# ఆలరించిన ముందస్తు బోగి వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



మకర సంక్రాంతిని పురస్కరించుకొని ఫెంటాస్టిక్ కిడ్డీ పార్టీ ఆధ్వర్యంలో గోదావరిఖని లక్ష్మినగర్‌లో నిర్వహించిన ముందస్తు బోగి వేడుకలు ఆలరించాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి హాజరై మహిళలతో కలిసి బోగి మంట కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహిళలతో కలిసి బోగి మంటలు వేసి ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ సంబురాలు జరుపుకున్నారు. మహిళలు తయారు చేసుకొని వచ్చిన సంక్రాంతి పిండి వంటలను ప్రత్యేకంగా వేసిన ముగ్గులో ఉంచారు. సంక్రాంతి పండుగ ముగ్గులు, గొబ్బెమ్మలు, పిండి వంటకాలు ఆకట్టుకున్నాయి. సంక్రాంతి పండుగకు రైతులు పండించిన పంట చేతి రావడంతో పల్లెల్లో రైతులు, ప్రజలు సంతోషంగా సంక్రాంతి పండుగను జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు.

# పెద్దపల్లి వార్త

## ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలభిషేకం

జూలపల్లి, ప్రభాతవార్త:



గత ఎలక్షన్స్‌లో మోదీ ఏదైతే రైతులకు యేటా ఈ సమ్మాన్ నిది కింద ఇచ్చే 6000 రూపాయలు మళ్ళీ బీజేపీ అధికారం లోకి రాగానే 10000 లకు పెంచుతారని మాట ఇచ్చి, ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఈ 10000 రూపాయలు గా పెంచడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దాపూర్ గ్రామ బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి రైతులు, కార్యకర్తలు పాలభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కంకణాల జ్యోతిబస్ బీజేవైఎం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ వార్డు సభ్యులు తీగల అశోక్ గౌడ్ మాట్లాడుతూ.. ఎట్టుబడి సాయం ని పెంచి నరేంద్ర మోదీ మరొక సారి రైతుల పక్షాన తాను నిలబడి ఉన్నానని నిరూపించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సంకెండ్ల నర్సయ్య, వడ్లకొండ సంపత్, చిప్ప వెంకటేశం, కొక్కుల భద్రయ్య, గూడూరి నరేష్, వడ్నాల సురేష్, పెసరు రాజు, ఉప్పుల రాము, సంపత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పిఆర్‌టియు నాయకులు

ప్రభాతవార్త ఎలిగేడు:

పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావును శనివారం పెద్ద పెల్లి లోని ఆయన నివాసంలో పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు కర్రు సురేష్ ప్రధాన కార్యదర్శి గండు కృష్ణమూర్తి ఎలిగేడు మండల పిఆర్టియు అధ్యక్షుడు మిట్టపల్లి యుగంధర్ రాష్ట్ర కార్యదర్శి రవీందర్ రావుల కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఉపాధ్యాయుల సమస్యలను నా దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు

## పి ఆర్ టి యు క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రధానోపాధ్యాయుడు

ప్రభాతవార్త ఎలిగేడు:

పిఆర్‌టియు టిఎస్ 2025 క్యాలెండర్ ను శనివారం ధూళికట్ట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సదయ్య క్యాలెండర్ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు మిట్టపల్లి యుగంధర్ రాష్ట్ర కార్యదర్శి రవీందర్రావు జిల్లా కార్యదర్శి శ్రీధర్ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, శ్రీకాంత్ బాబు శ్రీనివాస్ సంపత్ రెడ్డి సాధన శ్రీదేవి జ్యోతి లు పాల్గొన్నారు

## సోషల్ టాలెంట్ టెస్టులో విద్యార్థుల ప్రతిభ

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ (బాలికల) పాఠశాల విద్యార్థులు శనివారం రోజున జిల్లా కేంద్రంలోని అమర చందు కళ్యాణ మండపంలో తెలంగాణ స్టేట్ సోషల్ స్టడీస్ టెస్టు ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు జిల్లాస్థాయిలో సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. జూలపల్లి పాఠశాలలోని విద్యార్థి జి. అనూష ప్రథమ స్థానం 78/100 మార్కులు, ఎండి సాహిల్ ద్వితీయ స్థానం 76/100, సాయి ప్రసాద్ తృతీయ స్థానం 68/100, సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యారు. జిల్లా స్థాయిలో ఒకే పాఠశాల నుండి మూడు స్థానాలు కైవాసం చేసుకున్న విద్యార్థులకు మండలంలో ఎంఈఓ సరస్వతి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, శంకరయ్య ఉపాధ్యాయులు అభినందించారు.

# అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు పాలాభిషేకం

చొప్పదండి ప్రభాతవార్త

అభివృద్ధి ప్రదాత చొప్పదండి నియోజక వర్గ శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం చొప్పదండి పట్టణానికి 56.50 లక్షల రూపాయిలు నిధులు మంజూరు చేసినందుకు చొప్పదండి పట్టణం లోని స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యంలో మేడిపల్లి సత్యం చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ చొప్పదండి పట్టణాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సేవలు అర్షనీయమని కొనియాడారుకార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్యగౌడ్, కౌన్సిలర్ కొట్టే అశోక్, నాయకులు ముద్దం తిరుపతి గౌడ్, గుర్రంరాజేందర్ రెడ్డి, వొల్లాల కృష్ణహరి, దూస కైలాసపతి, మావురపు రాములు, మునిగాల సుధాకర్, తొడేటి డేవిడ్, నేరుమట్ల మల్లేశం, చిల్ల ఐలయ్య, నూనె చందు, ఈర్ల స్వామి, గోస్కుల కొమురెల్లి, జాడి రాజు, పెద్ది శ్రీనివాస్, యామ



తిరుపతి, మచ్చ రమేష్,గుంటి స్వరూప, పాలూరి ప్రసాద్, కొట్టే చంద్రయ్య, కనుమల్ల రాజశేఖర్, జహంగీర్, కళ్యానపు శ్రీనివాస్, రజాక్, బై మస్తాన్, గంగాధర్, గంగరాం, సోమిడి శ్రీనివాస్, విద్యాసాగర్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,అభిమానులు పాల్గొన్నారు

# కొండగట్టు అంజన్న ఇన్చార్జి ఈ ఓ గా వినోద్

మల్యాల, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ఈవో రామకృష్ణారావు హైదరాబాద్ గణేష్ టెంపుల్ కు బదిలీ అయ్యారు, కాగా కొండగట్టు ఆలయం కు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈవో వినోద్ కు ఇన్చార్జి బాధ్యతలు అప్పగిస్తూ ఆదేశాలు జారీ అయిన వెనువెంటనే వరంగల్ ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ రావు ను ఈ ఓ గా ట్రాన్స్ఫర్ చేస్తూ ఆదేశాలు జారీ అవ్వడం ఆ తదుపరి అతనిపై పలు తీవ్రమైన ఆరోపణలు ఉన్నప్పటికి కొండ గట్టు కు బదిలీ చేయడం పట్ల విమర్శలకు గురి కావడంతో, పరిస్థితిని గమనించి నదేవదాయ శాఖ అధికారులు కొండగట్టు ఆలయ ఇన్చార్జి బాధ్యతలను వేములవాడ ఆలయ ఈవో వినోద్ కు అప్పగించారు, ఈ మేరకు ఆయన శనివారం కొండగట్టులో బాధ్యతలు చేపట్టారు, ఆరోపణలు కలిగిన అధికారి పై విచారణ కొనసాగు తుండగానే ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆలయానికి వరంగల్ డిప్యూటీ కమిషనర్ ని బదిలీ చేస్తూ దేవదాయ శాఖ తీసుకున్న నిర్ణయాన్ని పలువురు విమర్శించడం కోసం మెరుపు!, ఇదిలా ఉండగా, ఇప్పటికే ఎన్నో అవస్థల్లో ఉన్న అంజన్న ఆలయానికి ఆరోపణలు ఎదుర్కొన్న అధికారిని నియ మించడం సబబు కాదని భక్తులతో పాటు పలువురు పేర్కొంటున్నారు,, కొండగట్టు అభివృద్ధికి కంకణం కట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ద త తో ఆలయ అభివృద్ధికి పాటుపడే విధంగా చొప్పదండిఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జోక్యం తీసుకోవాలని పలువురు కోరుతున్నారు

# అప్పర్ కార్డు తప్పకుండా నమోదు చేయాలి.

.మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు

అప్పార్ కార్డులు ఉపాధ్యాయులు తప్పకుండా నమోదు చేయాలని మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు సూచించారు ఈ మేరకుచొప్పదండి మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షిత్ ఆధ్వర్యం లో అప్పార్ కార్డు జనరేషన్ పైన మండలంలోని అన్ని పాఠశాల ల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ కోఆర్డినేట్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి యొక్క విద్యార్థి అర్హతల సర్టిఫికెట్లు అన్నీ కూడా ఒక బ్యాంక్ లాగా దీనిలో దాచుకోవచ్చని తెలిపారు. ఒకవేళ నా సర్టిఫికెట్లు పోగొట్టుకున్న సందర్భంలో ఆటోమేటిగ్గా ఈ పోర్టల్ నుంచి ఒరిజినల్స్ ని డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు. దీనిని చాలా ముఖ్యంగా భావించి అందరూ విద్యార్థులకు అప్పా ర్ కార్డు జనరేషన్



చేయాలని ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు.తర్వాత అప్పార్ ఏ విధంగా జనరేట్ చేసుకోవాలో అని ఏ ఎస్ ఓ మహేందర్ గారు తెలియ జేశారు ఈ సమావేశంలో మండలలోని ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# గురుకుల విద్యార్థులకు వైద్య పరీక్షలు

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాలలో విద్యార్థులకు చొప్పదండి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది వైద్య పరీక్షలను నిర్వహించారు ఈ మేరకు డాక్టర్ సమీనా విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించారు అవసరమైన విద్యార్థులకు మందులను అందజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎల్ స్వాతి వైస్ ప్రిన్సిపల్ పద్మజ ప్రభుత్వ ఆసుపత్రి సిహెచ్ఓ వెంకటస్వామి ఆశ వర్కర్లు పద్మ సుజాత తదితరులు పాల్గొన్నారు

# బాలాజీ నగరలో ఘనంగా లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు



**పెద్ద అడిశర్లపల్లి, 04 జనవరి ప్రభాత వార్త:** అందుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ అని టిఎస్ పి ఆర్ టి యు మండల అధ్యక్షులు, బాలాజీ నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు కె. మున్నా అన్నారు, శనివారం నాడు లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలను పాఠశాల విద్యార్థు లు ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ ఆరు చుక్కలను మారుస్తూ మూడు చుక్కలతో అందుల గల పిల్లలు బాగా చదువుతారని భావించి బ్రెయిలీని ప్రారంభించారని ఆయన అన్నారు, అందులకు చీకటి నుండి వెలుగును నింపిన ఘనుడు లూయిస్ బ్రెయిలీ అని కొనియాడారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## బోర్ వెల్ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని బీసీ కాలనీలోని స్మశాన వాటికలో బోర్వెల్ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు బీసీ కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ నాగరాజుకు మండల తహసిల్దార్ నవీన్ కుమార్ లకు వినతి పత్రాలను అందజేశారు బీసీ కాలనీ వాసులకు స్మశాన వాటిక లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో గత 15 సంవత్సరాల కిందట రెవెన్యూ శాఖ సర్వే నెంబర్ 341లో స్మశాన వాటికను చూపారని వాటిలో బోరువేశారని దానిని తమ బీసీ కాలనీవాసులు వినియోగించుకుంటున్నామని తెలిపారు ఈ నేపథ్యంలో సమీపంలో ఉన్న ఒక వ్యక్తి బోర్వెల్ను స్థలం నాదంటూ ధ్వంసం చేశారని ఫిర్యాదు చేశారు అతనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పలువురు బీసీ కాలనీవాసులు పాల్గొన్నారు


## మెగా కంపెనీలో కాపర్ వైర్లు చోరీ

చొప్పదండి ప్రభాతవార్త

మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామ శివారులో ఉన్న మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీలో కాపర్ వైర్ చోరీకి గురైందని చొప్పదండి ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు ఈ మేరకు ఇరవై ఒక్క లక్ష యాభై నాలుగు వేల విలువగల సింగిల్ కోర్ రాగి వైర్లు రాగి బస్సు బార్లు గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించినట్లు తెలిపారు ఎలక్ట్రో మెకానికల్ మేనేజర్ నేనావత్ గోపాల్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు

## చీకట్ల లచ్చయ్యకు ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణానికి చెందిన హనుమాన్ భజన మండలి సభ్యులు చీకట్లో లచ్చయ్యను పలువురు అయ్యప్ప భక్తులు ఘనంగా సన్మానించారు ఈ మేరకు రామడుగు మండల పరిధిలోని గోపాల్ రావు పేట గ్రామంలో 18వ సారి మాల ధరించిన అయ్యప్ప స్వామి పడిపూజ పరమేశ్వర గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అయోధ్య రామ మందిరం సంబంధించిన భక్తి పాటలు భక్తుల కోసం ఆలపించారు ఆయన ఆలపించిన ప్రతిపాట భక్తి పారవంశంతో ఉండడంతో భక్తులు ఆయనను ఘనంగా సన్మానించారు అయ్యప్ప స్వామి మడ్డి రవి గౌడు చీకట్లో లచ్చయ్యను సన్మానించారు అయ్యప్ప ఆశీస్సులు ఆయనకు వారి కుటుంబ సభ్యులకు ఉండాలని గురు స్వాములు ఆశీర్వచనాలను అందజేశారు ఈ కార్యక్రమంలో గురు స్వాములు దండేరవీందర్ పలువురు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు

# ఆధ్యాత్మిక పట్టణంగా వేములవాడ అభివృద్ధికి చర్యలు

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**
ఆధ్యాత్మిక పట్టణంగా వేములవాడ అభివృద్ధి అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మిని సమావేశ మందిరంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లతో కలిసి వేములవాడ ఆలయ అభివృద్ధి పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. బద్ది పోచమ్మ ఆలయం రిన్నోవేషన్ పనులు, శివార్చన వేదిక నిర్మాణం, గుడి చెరువు మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి, వేములవాడ, కోరుట్ల, వేములవాడ వట్టెమ్లా రోడ్డు విస్తరణ పనులు, మూడవ బ్రిడ్జి నుంచి రాజేశ్వర స్వామి దేవాలయానికి రోడ్డు విస్తరణ పనులు, భక్తులకు ఆధునిక వస్తువుల కల్పన, అన్నదానం భవన్ నిర్మాణం, అంబేద్కర్ జంక్షన్, జయవరం లే ఔట్ అభివృద్ధి వంటి సుమారు 199.49 కోట్ల విలువ గల పనులపై ప్రభుత్వ విప్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఆలయ కార్యాలయంలో సామాగ్రి ఫర్నిచర్ కొనుగోలు చేయమని సంవత్సరం క్రితం ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇప్పటి వరకు చేయలేదని ఆయన ఆలయ అధికారుల పై మండిపడ్డారు. సంక్రాంతి నాటికి అన్నదాన భోజన హాల్, సమావేశ మందిరంలో నూతన ఫర్నీచర్ అందుబాటులో తీసుకుని రావాలని అన్నారు. ఆలయం వద్ద భక్తుల వసతి కోసం సూట్ రూమ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. భక్తుల వసతి దగ్గర పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, దోమలు వంటి సమస్యలు రాకుండా రెగ్యులర్ ఫాగింగ్ జరగాలని అన్నారు. బద్ది పోచమ్మ ఆలయం వద్ద బోనాలు, పట్నాల మండపాలు, వేయిటింగ్ హాల్ నిర్మాణానికి 39 గుంటల భూమి సేకరించామని, 9 కోట్ల 90 లక్షలతో చేపట్టిన బద్ది పోచమ్మ రిన్నోవేషన్ పనులు త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గుడి చెరువు విస్తరణ కోసం 34 ఎకరాల పట్టా భూమి సేకరించామని, 12 కోట్లతో గుడి చెరువు మిని ట్యాంక్ బండ్ అభివృద్ధి, ఫ్యామిలీ థియేటర్, విగ్రహం, నీటి సరఫరా, విద్యుత్, ల్యాండ్ స్కేపింగ్, వాకింగ్ ట్రాక్ పనులు శివరాత్రి కు ముందు ప్రారంభం కావాలని అన్నారు. ఒక తీరం వైపు భక్తులు స్నానం చేసేందుకు వీలుగా ఏర్పాట్లు ఉండాలని, అక్కడ బోటింగ్ సౌకర్యం కూడా మరో తీరం వైపు ఉండే విధంగా మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి జరగాలని అన్నారు. అంబేద్కర్ జంక్షన్ వద్ద చేపట్టిన అభివృద్ధి పనులను కొనసాగించి త్వరితగతిన పూర్తి చేయాలని, అక్కడ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. శివార్చన వేదిక వద్ద అవసరమైన సామాగ్రి, ఇతర పనులు పూర్తి చేయాలని అన్నారు. వేములవాడ కోరుట్ల, వేములవాడ వట్టెమ్లా కు 9 కోట్ల 95 లక్షలతో చేపట్టిన 100 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు శివరాత్రి నాటికి పూర్తి కావాలని ప్రభుత్వ విప్ ఆదేశించారు. మూల వాగు బ్రిడ్జి నుంచి దేవాలయం వరకు రోడ్డు విస్తరణ పనులు సకాలంలో పూర్తి కావాలని అన్నారు. ఆలయ విస్తరణ కు సంబంధించి డిపిఆర్ పనులు నెలాఖరు నాటికి, అన్నదాన సత్ర భవన నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే అందించాలని అన్నారు. వేములవాడ ఆధ్యాత్మిక శోభ తీసుకుని వచ్చేందుకు వీలుగా ఆలయం బయట ఉన్న గుడి చెరువు అభివృద్ధి, బద్దె పోచమ్మ, రోడ్డు విస్తరణ పనులు, జంక్షన్ అభివృద్ధి వంటి పనులు శివరాత్రి లోపు ప్రారంభం కావాలని, ఆలయం లోపల విస్తరణ పనులు శివరాత్రి తర్వాత ప్రారంభించేలా ప్రణాళిక తయారు చేయాలని ప్రభుత్వ విప్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ..... వేములవాడ దేవాలయం సంబంధించి సమావేశ మందిరం, భోజన హాల్ లో అవసరమైన ఫర్నిచర్ కు వెంటనే షార్ట్ టెండర్ పిలిచి 3 రోజులలో కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెండు నెలల కాలంలో గుడి చెరువు దగ్గర చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్, ఆర్అండ్బి, ఇరిగేషన్, వేములవాడ దేవస్థానం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## అగ్రహారం అంజన్న ఆలయం వరకు సమగ్ర శిక్ష ఉద్యోగుల పాదయాత్ర

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**



సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలంటూ 26వ రోజు దీక్షలో భాగంగా శనివారం ఉద్యోగులు కలెక్టరేట్ చౌరస్తా నుంచి అగ్రహారం జోడు ఆంజనేయ స్వామి ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించి ఆలయంలో హనుమాన్ భజన చేసి నిరసన తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ న్యాయమైన డిమాం డ్లను వెంటనే పరిష్కరించేలా చూడాలంటూ ఆలయంలో 11 ప్రదక్షిణలు నిర్వహించి, భజనలు చేశారు. అనంతరం ఆలయం ముందు కరీంనగర్ సిరిసిల్ల రహదారి వద్ద మానవహారంగా ఏర్పడి ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని, అంతవరకు పే స్కేల్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష జాక్ అన్ని విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తను పరామర్శించిన చల్మెడ

**కొనరావుపేట, ప్రభాతవార్త.**



కొనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త కూస బాల్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురి కాగా బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఇన్ ఛార్జి చల్మెడ లక్ష్మీనర్సింహా రావు శనివారం పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ మార్కెట్‌చైర్మన్ ప్రభాకర్ రావు, మండల రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దొంతర వేణి శ్రీనివాస్, యూత్ నాయకులు శివతేజ రావు, భూపతి తదితరులున్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**కొనరావుపేట, ప్రభాతవార్త.**
కొనరావుపేట తెలంగాణ మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో 100 సీట్లకు, 7, 8, 9, 10వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లకు ఈ నెల 6 సోమవారం నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ప్రిన్సిపల్ ఆంచ శివకుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 28 చివరి తేదీ అని, దరఖాస్తు ఫారంను పాఠశాలలో సమర్పించాలని తెలిపారు. పాఠశాలలో ఉచితంగా నోట్ బుక్స్, పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని, ఉచితంగా యూనిఫారం ఇవ్వడం జరుగుతుందని, మిడ్ డే మీల్స్ ఉంటుందని, ఒకేషనల్ ఎడ్యూకేషన్ కూడా ఉందని, ఎటిఎల్ ల్యాబ్ సౌకర్యం ఉందని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

***కేసముద్రం, జనవరి 4, ప్రభాతవార్త***
సివిల్ సప్లయ్ కార్పోరేషన్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి మండల కార్యదర్శి మంద భాస్కర్ డిమాండ్ చేసారు. రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా శనివారం మండల కేంద్రంలో ఏఐటియుసి అనుబంధ సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ హమాలి కార్మికుల నూతన రేట్లు పెంచి జీవోను అమలు చేయకుండా కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆరోపించారు.

## మల్లుగారి నర్సాగౌడ్‌కు తెలుగు వెలుగు నంది పురస్కారం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



సామాజిక సేవారంగంలో విశిష్ట కృషి చేసిన గంభీరావుపేట మండల మాజీ జడ్పిటిసి మల్లుగారి నర్సా గౌడ్ కు తెలుగు వెలుగు నంది పురస్కారానికి ఎంపికయ్యారు. స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని తెలుగు వెలుగు నంది పురస్కారాల మహోత్సవంలో రాజన్న సిరిసిల్ల లో సామాజిక సేవారంగంలో విశిష్ట కృషి చేసిన నర్సా గౌడ్ కు పురస్కార సన్మాన పత్రం అందజేయనున్నారు. ఈనెల 11న హైదరాబాద్ వేదికగా పురస్కారం పంపిణీ చేయనున్నారు. మండల కేంద్రంలోని మా అనాథ వృద్ధాశ్రమంలో ఏళ్ల తరబడిగా నర్సా గౌడ్ వృద్ధులకు సేవలు అందిస్తున్నారు. ఆశ్రమంలో మృతి చెందిన వృద్ధులకు అన్ని తానే అయి దహన సంస్కారాలు నిర్వహిస్తున్నారు. వృద్ధులకు దగ్గరుండి వారి బాగోగులు చూసుకుంటూ సేవలు అందిస్తున్నారు. నర్సా గౌడ్ కు తెలుగు వెలుగు నంది పురస్కారం అందడం పలువురు హర్షిస్తున్నారు.

## 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు శాశ్వత పరిష్కారం చూపించాలి

**పి ఆర్ టి యు టి ఎస్ డైరీ ఆవిష్కరణలో శాసనమండలి సభ్యులు టి జీవన్ రెడ్డి**

.జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు శాశ్వత పరిష్కారం చూపించాలని కేవలం స్పౌజ్ ఉపాధ్యాయులకు మాత్రమే కాకుండా బాధిత ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయాలని వారు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్ లో పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యాళ్ళ అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పి ఆర్ టి యు టి ఎస్ 2025డైరీ ఆవిష్కరణలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ, పాత పది జిల్లాలను జోన్లుగా మారుస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు మార్పు కొరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని శాసనమండలి సభ్యులు టి జీవన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు రవికుమార్ గోవర్ధన్ ప్రసాద్ మహేష్ శ్రీనివాస్ రెడ్డి తోట రాజేష్ దుబ్బయ్య భాస్కర్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రాజగోపాల్ మల్లారెడ్డి రాజేందర్ రెడ్డి రవీందర్ వసంతరావు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

## కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న కరీంనగర్ టౌన్ ఏసిపి వెంకటస్వామి

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**



శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని శనివారం కుటుంబ సమేతంగా కరీంనగర్ టౌన్ ఏసిపి వెంకటస్వామి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు కోడె మొక్కు చెల్లించుకున్న అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వాదం చేశారు. వీరి వెంట ఆలయ ఉద్యోగులు ఉన్నారు.

## లోక కళ్యాణార్థం ప్రత్యేక పూజలు

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**
వేములవాడ భీమేశ్వరాలయంలో లోక కళ్యాణార్థం పుష్య శుద్ధ షష్టి ఆదివారం (పుష్యార్కం) పర్వదినం రోజున వేములవాడ నగర బ్రాహ్మణ కుటుంబాల ఆధ్వర్యంలో భీమేశ్వరాలయంలో అశ్వత్థ నారాయణ సహిత శ్రీ ఆంజనేయ స్వామి వారికి లోక కళ్యాణార్థం సహస్ర మన్యుసూక్త అభిషేకము, హవనము నిర్వహించబడును. శ్రీ భీమేశ్వర స్వామి వారికి రుద్రాభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించదానికి వేములవాడ బ్రాహ్మణులచే సంకల్పించననైది. కావున భక్తులందరూ విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు.

## సమగ్ర అభివృద్దే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**గూడూరు, జనవరి 4, ప్రభాతవార్త**
సమగ్ర అభివృద్దే లక్ష్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మండలంలోని మచ్చర్ల గ్రామంలో శనివారం ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో మంజూరు చేసిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే గూడూరు మండలానికి నూతనంగా కేటాయించిన అంబులెన్స్‌లను స్థానిక సిహెచ్‌సి ప్రాంగణంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు.

# ఆధ్యాత్మిక పట్టణంగా వేములవాడ అభివృద్ధికి చర్యలు

– ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

సిరిసిల బ్యూరో, జనవరి 04, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక పట్టణంగా తీర్చిదిద్దుతూ అభివృద్ధి లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మిని సమావేశ మందిరంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి వేములవాడ ఆలయ అభివృద్ధి పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారుబద్ది పోచమ్మ ఆలయం రిన్నోవేషన్ పనులు, శివార్చన వేదిక నిర్మాణం, గుడి చెరువు మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి, వేములవాడ కోరుట్ల, వేములవాడ వట్టెంలా రోడ్డు విస్తరణ పనులు, మూడవ బ్రిడ్జి నుంచి రాజ రాజేశ్వర స్వామి దేవాలయానికి రోడ్డు విస్తరణ పనులు, భక్తులకు ఆధునిక వసతుల కల్పన, అన్నదాన భవన్ నిర్మాణం, అంబేద్కర్ జంక్షన్, జయవరం లేఔట్ అభివృద్ధి వంటి సుమారు 199.49 కోట్ల విలువ గల పనులపై ప్రభుత్వ విప్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ..ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... ఆలయ కార్యాలయంలో సామాగ్రి ఫర్నిచర్ కొనుగోలు చేయమని సంవత్సరం క్రితం ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇప్పటి వరకు చేయలేదని ఆలయ అధికారుల పై మండిపడ్డారు. సంక్రాంతి నాటికి అన్నదాన భోజన హాల్, సమావేశ మందిరంలో నూతన ఫర్నీచర్ అందుబాటులో తీసుకుని రావాలన్నారు. ఆలయం వద్ద భక్తుల వసతి కోసం సూట్ రూమ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. భక్తుల వసతి దగ్గర పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, దోమలు వంటి సమస్యలు రాకుండా రెగ్యులర్ ఫాగ్గింగ్ జరగాలని అన్నారు. బద్ది పోచమ్మ ఆలయం వద్ద బోనాలు, పట్నాల మండపాలు, వెయిటింగ్ హాల్ నిర్మాణానికి 39 గుంటల భూమి సేకరించామని, 9 కోట్ల 90 లక్షలతో చేపట్టిన బద్ది పోచమ్మ రిన్నోవేషన్ పనులు త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గుడి చెరువు విస్తరణ కోసం 34 ఎకరాల పట్టా భూమి సేకరించామని, 12 కోట్లతో గుడి చెరువు మిని ట్యాంక్ బండ్ అభివృద్ధి, ఫ్యామిలీ థియేటర్, విగ్రహం, నీటి సరఫరా, విద్యుత్ ,ల్యాండ్ స్కేపింగ్, వాకింగ్ ట్రాక్ పనులు శివరాత్రి కు ముందు ప్రారంభం కావాలని అన్నారు. ఒక తీరం వైపు భక్తులు స్నానం చేసేందుకు వీలుగా ఏర్పాట్లు ఉండాలని, అక్కడ బోటింగ్ సౌకర్యం కూడా మరో తీరం వైపు ఉండే విధంగా మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి జరగాలని అన్నారు. అంబేద్కర్ జంక్షన్ వద్ద చేపట్టిన అభివృద్ధి పనులను కొనసాగించి త్వరితగతిన పూర్తి చేయాలని, అక్కడ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. శివార్చన వేదిక వద్ద అవసరమైన సామాగ్రి, ఇతర పనులు పూర్తిచేయాలని అన్నారు. వేములవాడ కోరుట్ల, వేములవాడ వట్టెమ్ల కు 9 కోట్ల 95 లక్షలతో చేపట్టిన 100 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు శివరాత్రి నాటికి పూర్తి కావాలని ప్రభుత్వ విప్ ఆదేశించారు. మూల వాగు బ్రిడ్జి నుంచి దేవాలయం వరకు రోడ్డు విస్తరణ పనులు సకాలంలో పూర్తి కావాలని అన్నారు. ఆలయ విస్తరణ కు సంబంధించి డి.పి.ఆర్ పనులు నెలాఖరు నాటికి, అన్నదాన సత్ర భవన నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే అందించాలని అన్నారు. వేములవాడ ఆధ్యాత్మిక శోభ తీసుకుని వచ్చేందుకు వీలుగా ఆలయం బయట ఉన్న గుడి చెరువు అభివృద్ధి, బద్దె పోచమ్మ, రోడ్డు విస్తరణ పనులు, జంక్షన్ అభివృద్ధి వంటి పనులు శివరాత్రి లోపు ప్రారంభం కావాలని, ఆలయం లోపల విస్తరణ పనులు శివరాత్రి తర్వాత ప్రారంభించేలా ప్రణాళిక తయారు చేయాలని ప్రభుత్వ విప్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ వేములవాడ దేవాలయం సంబంధించి సమావేశ మందిరం, భోజన హాల్ లో అవసరమైన ఫర్నిచర్ కు వెంటనే షార్ట్ టెండర్ పిలిచి 3 రోజులలో కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెండు నెలల కాలంలో గుడి చెరువు దగ్గర చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, వేములవాడ దేవస్థానం అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హోరెత్తించిన ఫ్రెషర్స్ డే వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖనిలోని యూనివర్సిటీ పిజి కళాశాలలో కామర్స్, బిజినెస్ మెనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో జూనియర్ విద్యార్థులకు సీనియర్లు స్వాగతం పలుకుతూ నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలు హోరెత్తించాయి. ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రమాకాంత్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో ఎంచుకున్న లక్ష్యం దిశగా ముందుకు సాగాలని అన్నారు. శాతవాహన యూనివర్సిటీ అడిషనల్ కంట్రోలర్ ఫర్ ఎగ్జామినేషన్ డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగిత లక్షణాలు పెంపొందించుకొని ప్రభుత్వం, ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ రవి, డ్టార్ ప్రసాద్, సావిత్రి, శ్యాం కుమార్, డాక్టర్ రమేష్ రెడ్డి, అజయ్ కుమార్, యాదయ్య, ఎంకామ్, ఎంబిఎ, ఎంఎస్సి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## లక్ష డప్పులు... వెయ్యి గొంతుల

## మహా కళా ప్రదర్శనలను విజయవంతం చేయండి

– మాజీ ఎమ్మెల్యే కాజీపేట లింగయ్య

– మాదిగ కళా నాయకుల సన్నాహక సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా ఎంఆర్పిఎస్ జెండా పట్టుకొని మంద



కృష్ణ మాదిగ పోరాడుతున్నారని, వారు చేపట్టిన మాదిగ కళా నాయకుల కవాతుకు మద్దతుగా మాదిగలంతా సహకరించాలని, వారు మెంబర్ నుంచి పార్లమెంట్ సభ్యుని వరకు, అటెండర్ నుంచి ఐఎఎస్ వరకు మనిషికో డప్పు కొనుక్కొని వెయ్యి గొంతులు, లక్ష డప్పులు మహా కళా ప్రదర్శనలను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య పిలుపునిచ్చారు. రామగుండం నియోజక వర్గ మాదిగ కళా నాయకుల సన్నాహక సమావేశం శనివారం గోదావరిఖనిలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఎస్సీలలో ఉన్న 59 కులాల్లో కేవలం ఒక కులం మాత్రమే ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉందని అన్నారు. అన్ని ఉద్యమాల్లో, రాజకీయ పార్టీల గెలుపు ఓటములలో మాదిగ కళాకారుల పాత్ర ఉందని అన్నారు. ఎన్నో మంచి చెడులలో, ఎందరికో డప్పు కొట్టి పాట పాడామని, ఇప్పుడు మొట్టమొదటి సారిగా తమ హక్కుల సాధన కోసం డప్పులు కొట్టబోతున్నామని అన్నారు. ఈ నెల 7 నుంచి ఫిబ్రవరి 7 వరకు లక్ష డప్పులు, వెయ్యి గొంతుల కళా నాయకుల కవాతు కార్యక్రమాన్ని ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ సూర్యపేట జిల్లా కేంద్రంలో ప్రారంభించనున్నారని తెలిపారు. అనంతరం ఎంఎస్పి రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాట్లాడారు. రామగుండం నియోజక వర్గ పరిధిలోని మాదిగ, మాదిగ ఉప కులాల కళా నాయకులంతా విధంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా కళా ప్రదర్శన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గాజుల రమేష్, ఉపాధ్యక్షులుగా దూడ పాక సతీష్, పులిపాక దేవేందర్, పొయ్యిల రాజు, ప్రధాన కార్యదర్శిగా చిలుముల వెంకటస్వామి, ప్రచార కార్యదర్శిగా బెజ్జల రమేష్, పట్ల రత్నం, సహాయ కార్యదర్శిగా చిలుముల ఎల్లయ్య, మెరుపేటి మల్లయ్య, వాసాల రాజయ్య, మేకల శ్రవణిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా గాయకుడు రామంచ భరత్, నాయకులు ఏట రవి, పాముకుంట్ల భాస్కర్, రామచంద్రం, మంతిని చందు, వడ్డెపల్లి శంకర్, పులిపాక బానేష్, తూండ్ల రాజన్న, పల్లె లింగన్న, యాకూబ్ తదితరులున్నారు.

## జిల్లా ఆసుపత్రి సేవలను అవసరమైన రోగులు వినియోగించుకోవాలి

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అందే వైద్య సేవలు గణనీయంగా పెరిగాయని, వీటిని జిల్లాలోని అవసరమైన రోగులు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ నెలలో జిల్లా ఆసుపత్రిలో జనరల్ మెడిసిన్ విభాగంలో 7వేల 695 ఔట్ పేషంట్లు, 838 మంది ఇన్ పేషంట్లు వైద్య సేవలు పొందారని కలెక్టర్ తెలిపారు. మన జిల్లా ఆసుపత్రిలో డిసెంబర్ నెలలో 113 మందిక కంటి, 55 ఆర్థోపెడిక్, 33 జనరల్ శస్త్ర చికిత్స సర్జరీలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. ఆసుపత్రిలో ప్రారంభించిన డెంటల్ సేవలు ద్వారా 193 మంది లబ్ధి పొందారని తెలిపారు. జిల్లాలోని మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో పిల్లల విభాగంలో 2వేల 669 మంది ఔట్ పేషంట్లు, 291 మంది ఇన్పేషంట్లు వైద్య సేవలు పొందారని, డిసెంబర్ నెలలో మొత్తం 192 ప్రసవాలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. సంపూర్ణమైన వైద్య సేవలు అందించినందుకు గాను జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, వివిధ రకాల స్పెషలిస్ట్ డాక్టర్ల బృందాన్ని జిల్లా కలెక్టర్ అభినందిస్తూ, ఈ వైద్య సేవలను పూర్తిగా ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## రాంపూర్ అటవీ ప్రాంతంలో పులి ఆనవాళ్లు గుర్తించిన డీ ఫ్ వో


కొత్తగూడ జనవరి 4 ప్రభాత వార్త :

గత కొన్ని రోజులుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పులి కలకలం సృష్టిస్తున్న నేపథ్యంలో తాజాగా శనివారం నాడు మండలంలోని రాంపూర్ అటవీ ప్రాంతంలో జిల్లా అటవీ శాఖ అధికారి విశాల్, ఎప్డీఓ చంద్ర శేఖర్ , కొత్తగూడ రేంజ్ ఆఫీసర్ వజహత్ లు కలిసి పులి ఆనవాళ్ళ కొరకు అటవీ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తుండగా, రాంపూర్ అటవీ ప్రాంతంలోని మగ పులి ఆనవాళ్లను మరోసారి కనుక్కోవడం జరిగిందన్నారు.తాజాగా శుక్రవారం గుర్తించిన ఆనవాళ్ళ ఆధారంగా మగ పులి అని అటవీ శాఖ అధికారులు నిర్ధారించారు.ప్రస్తుతం పులి కన్న గండి కామారం గుండాల వైపు, లేదా ములుగు నర్సంపేట ప్రాంతాల్లో ఉన్నట్లు అనుమానం వ్యక్తపరుస్తున్నారు. కొత్తగూడ రేంజ్ పరిధిలోని అధికారులు ఎప్పటికప్పుడు, టీంల వారిగా ఏర్పాటు చేసుకొని పులి కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, డీ ఎఫ్ ఓ విశాల్ అధికారులకు ఆదేశించారు.

## హుస్సేన్ మియా పరివాహక ప్రాంత రైతులకు సాగునీరు

ఎమ్మెల్యే విజయ రమణారావు

జూలపల్లి,ప్రభాతవార్త:



కాకతీయ కాలువ నుండి పెద్దాపూర్ చెరువును నింపడం ద్వారా హుస్సేన్ మియా వాగు పరివాహక ప్రాంత పంట పొలాలకు సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు.జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో శనివారం రోజున చెరువును ఆయన పరిశీలించారు.కాకతీయ కాలువ రేవెల్లె క్రాస్ రెగ్యులేటరీ (సిఆర్) నుండి డి 83 కెనాల్ ద్వారా పెద్దాపూర్ చెరువును నింపి, చెరువు ముత్తడి ద్వారా నీటిని హుసేనిమియా వాగులోకి పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. తద్వారా హుసేనిమియా వాగు పరివాహక ప్రాంతంలోని రైతులకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు.ఈ మేరకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ ఎస్ ఈ,ఈఈ తదితర అధికారులను ఎమ్మెల్యే ఫోన్ ద్వారా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరి వేణుగోపాల్ రావు,గండు సంజీవ్,కొమ్ము పోచాలు,సిరికొండ కొమురయ్య, బండి స్వామి,జక్కని శంకరయ్య,పెసర స్వామి,చెరుకు కనకయ్య,తదితరులు పాల్గొన్నారు.

## డైరీ కాలెండర్ 2025 ఆవిష్కరణ

కొత్తగూడ జనవరి 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంఈఓ గుమ్మడి లక్ష్మీనారాయణ చేతుల మీదుగా టీఎస్ యుటిఎఫ్ డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ శనివారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ..జిల్లా కార్యదర్శి ఈసం నరసింహా రావు, మండల అధ్యక్షులు పూజెం రాంచందర్,ప్రధాన కార్యదర్శి బోడ.మంగీలాల్ గంగారం మండల అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి సువర్ణపాక సమ్మయ్య సంఘ సీనియర్ నాయకులు మల్యం వీరస్వామి పున్నం కొమురయ్య ,చంద శ్రీనివాస్ ,ని.నారాయణ, జు.సుభాష్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సైబర్ నేరాలపై అవగాహన

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

గోదావరిఖని వన్టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని స్థానిక లక్ష్మీనగర్లో గోల్డ్ షాప్ ఓనర్స్, లేబర్స్కు స్థానిక స్వతంత్ర చౌక్ వద్ద సైబర్ నేరాలపై సిఐ ఇంద్రసేనా రెడ్డి అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల నుంచి వారికి మోసపూరితమైన కాల్స్ వస్తున్న నేపథ్యంలో వన్టౌన్ సిఐ ఇంద్రసేనా రెడ్డి సైబర్ నేరాలపై వారికి అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరూ సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత ఫోన్ కాల్స్కు రెస్పాండ్ కావద్దని, వారికి ఓటిపిలు చెప్పవద్దని, అనవసరమైన లింకులను ఓపెన్ చేయవద్దని సూచించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## జిల్లాస్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

గొల్లపల్లి ప్రభాతవార్త :

ఎస్సిఇఆర్టి, ఎల్టా ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తుండగా గొల్లపల్లి మోడల్ స్కూల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో భాగంగా ఇంగ్లీష్ ఒలంపియాడ్ ఎలక్యూషన్ పోటీలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైన గొల్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు. మోడల్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు మండల స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచారు.ఒలింపియాడ్ విభాగంలో పి. కావ్య, జె విశ్వక్సేనా, ఎలక్యుషన్ విభాగంలో బి ఆశిష్ ,ఎండి జోహార జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన జమునాదేవి విద్యార్థులను అభినందించారు.ఏం ఇ వో మాట్లాడుతూ ఇంగ్లీష్ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపాల్ సుంకరి రవి ప్రత్యేక చొరవ చూపడం వల్లే విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుంకర రవి వైస్ ప్రిన్సిపల్ తిరుపతి ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థి ఎంపి

ధర్మారం ప్రభాతవార్త

పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల లో ఇంటర్ సిఇసి ప్రథమ సంవత్సరం చదువుతున్న బి చందు ప్రియ, జాతీయ స్థాయి అండర్ 19 వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఇరవేణి రాజ్ కుమార్ తెలిపారు, డిసెంబర్ 10 నుండి 12 వరకు మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన రాష్ట్ర పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు ఈనెల 6 నుండి 10 వరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో విజయవాడలో జరిగే 68 వా ఎస్ జి ఎఫ్ జాతీయస్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున పాల్గొంటుంది, జాతీయస్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిచిన తెలంగాణకు మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపాల్ తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు బైకాని కొమురయ్య, మేకల సంజీవరావు, ఉపాధ్యాయులు విద్యార్థిని తల్లిదండ్రులు, పాల్గొన్నారు.



## ప్రతిభా పోటీలో సత్తా చాటిన మోడల్ స్కూల్ విద్యార్థిని

పెగడపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభ పాటవ పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థిని మాసురి మృణాలిత సత్తా చాటింది. శని వారం రోజున జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్ లో తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ,గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ లో మోడల్ స్కూల్ కి చెందిన విద్యార్థిని మాసూరి మృణాలిత మండల స్థాయి మొదట బహుమతి సాధించినట్లు ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సంధర్భంగా మండల స్థాయి మొదటి బహుమతి సాధించిన మృణాలిత కి డి సి ఈ బి కార్యదర్శి మురళి మనోహర చారి,డాక్టర్ ఎస్.అభిషేక్ రాజగోపాల్ రావు లు మెమెంటో, సర్టిఫికేట్ ప్రధానం చేశారు.మండల స్థాయి మొదటి బహుమతి సాధించిన మృణాలిత ను ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి,సోషల్ ఉపాధ్యాయురాలు సంధ్యా రాణి ప్రత్యేకంగా అభినందించారు.



## పొలంలో వరి నారుతో సీ ఎం పేరు ప్రధర్శనా

### సీ ఎం పై అభిమానాన్ని చాటుకున్న మహిళా నాయకురాలు

పెగడపల్లి, ప్రభాతవార్త:


రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఉన్న అభిమానాన్ని పొలంలో వరి నారుతో చూపించారు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి శోభారాణి. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికేపల్లి గ్రామ మాజీ సర్పంచ్, పెగడపల్లి మాజి జడ్పిటీసి, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ కార్యదర్శి తాటిపర్తి శోభారాణి శనివారం తన వ్యవసాయ పొలంలో వరి నాట్లు వేస్తుండగా సీఎం రేవంత్ రెడ్డి పై ఉన్న అభిమానంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును వరి నారుతో ప్రదర్శించి రైతుల పక్షపాతి సీఎం అని తమ అభిమానాన్ని చూపారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ రాష్ట్రన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్న సీఎం ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేయడానికే తాను పొలంలో రేవంత్ రెడ్డి పేరును ప్రదర్శించానని శోభారాణి తెలిపారు. శోభారాణిని కాంగ్రెస్ శ్రేణులతో పాటు, రైతులు అభినందించారు.




## నిధుల దుర్వినియోగం ఫిర్యాదు పై అధికారుల విచారణ

.ధర్మపురి ప్రభాతవార్త.

ధర్మపురి మున్సిపాలిటీ ఏర్పడక ముందు గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో నిధులు దుర్వినియోగం జరిగాయని ధర్మపురికి చెందిన సయ్యద్ అజ్మత్ అలీ అనే వ్యక్తి గతంలో కలెక్టర్ కార్యాలయంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు విచారణ జరిపారు. అప్పటి గ్రామపంచాయతీ సర్పంచ్ , ప్రస్తుత మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ, తన కుమారుడు సంగి రాజశేఖర్ లు ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారని అజ్మత్ అలి ఫిర్యాదు చేయగా, స్థానిక సంస్థలు జిల్లా అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి శనివారం మున్సిపల్ కార్యాలయంలో విచారణ జరిపి పలు రికార్డులను పరిశీలించారు. ఫిర్యాదు దారుడైన అజ్మత్ అలీతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సతమ్మ, రాజశేఖర్ లను విచారణకు సంబంధించి పలు అంశాలపై ప్రశ్నించి , రికార్డులను పరిశీలించారు. విచారణ సమయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఉన్నారు.



## స్నేహితుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంఎల్ ఏ

ఎండపల్లి ప్రభాతవార్త,

మండలంలోని రాజారాంపల్లికి చెందిన ,ప్రముఖ వ్యాపారి,అక్కినపల్లి



రవికిరణ్ వారి తండ్రి అక్కినపల్లి సత్యనారాయణ గత నవంబర్ నెలలో స్వర్గస్తులైనారు,ఇట్టి విషయం తెలుసుకున్న , చిరకాల మిత్రుడు ,మంచిర్యాల మాజీ శాసన సభ్యులు నడిపెల్లి దివాకర్ రావు,శనివారం , రాజారాం పల్లి లోని సత్య నారాయణ నివాసానికి ,విచ్చేసి ఆయనతో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేస్తూ,వారి కుటుంబాన్ని పరామర్శించారు

## నృసింహాలయాన్ని దర్శించుకున్న కరీంనగర్ సెషన్ జడ్జ్ .

ధర్మపురి ప్రభాతవార్త.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి



దేవాలయాన్ని కరీంనగర్ సెషన్ జడ్జ్ నీరజ శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు అధికారులు మొదటగా పూర్ణకుంభ స్వాగతంతో ఆమెను ఆలయంలోకి స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి , స్వామివారి చిత్రపటం తో పాటు శేష వస్త్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జడ్జ్ వెంట స్థానిక ఎస్సై ఉదయ్ కుమార్ , సిబ్బంది ఉన్నారు.

## హమాలీ కార్మికులకు కూలి రెట్లను అమలు చేయాలి

మంథనిరూరల్ ప్రభాతవార్త

సివిల్ సిప్లై హమాలీ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా శనివారం మంథనిలోని సివిల్ సప్లై గోదాం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో హమాలీ కార్మికులు నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీ కార్మికులకు ఎగుమతి దిగుమతి అంశంలో కూలి రెట్లను పెంచుతామని రాష్ట్ర ప్రభుత్వం నూతన ఒప్పందాన్ని కుదుర్చుకుందాని ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అమాలి కార్మికులకు భవన నిర్మాణ కార్మికుల వలె సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఇతర సమస్యలను పరిష్కరించాలని ఇట్టి విషయంలో పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఐటీ పరిశ్రమ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని హమాలీ కార్మిక సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలి కార్మికులు రామకృష్ణ, రవి, శంకర్,తదితర హమాలీలు పాల్గొన్నారు.



# రోగులకు మెరుగైన వసతులతో వైద్య సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వసతులతో వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో గోదావరిఖని జనరల్ ఆసుపత్రి నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జనరేటర్, పేయింట్ రూమ్స్, ఏఆర్‌టి సెంటర్, ప్రసూతి ఇంటెన్సివ్ కేర్ యూనిట్ మంజూరు చేశామని, వీటిని



నిర్మాణాలు పూర్వతున్న దృష్ట్యా ఈ సేవలు ప్రజలకు త్వరలో అందుబాటులోకి తీసుకు రావాలని కలెక్టర్ సూచించారు. రామగుండంలోని సింగరేణి మెడికల్ కాలేజీ నిర్వహణకు సంబంధించి సమీక్షించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అన్నప్రసన్న కుమారీ, డిసిహెచ్ఓ ఎస్.శ్రీధర్, గోదావరిఖని జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్‌సింగ్, సింగరేణి మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందు సింగ్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# మెరుగైన విద్య, నాణ్యమైన పౌష్టికాహారం పంపిణీయే లక్ష్యం

- విద్యార్థుల సంరక్షణకు అన్ని చర్యలు
- అన్ని హాస్టల్ లలో ఒకే మెనూ
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- విద్యార్థులకు కాస్మోటిక్ కిట్స్‌పంపిణీ
- విద్యార్థులతో కలసి భోజనం చేసిన ప్రభుత్వ విప్

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

మెరుగైన విద్య, నాణ్యమైన పౌష్టికాహారం పంపిణీయే లక్ష్యం అని, విద్యార్థుల సంరక్షణకు అన్ని చర్యలు తీసుకోబడతాయని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ పట్టణంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కాస్మోటీక్స్ పంపిణీ చేసి అనంతరం విద్యార్థులతో ఎమ్మెల్యే కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి ఏటా నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్న గత ప్రభుత్వాలు విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు పెంచలేదని, 10 సంవత్సరాల తర్వాత ప్రజా ప్రభుత్వంలో కాస్మోటిక్, డైట్ చార్జీలు పెంచడం జరిగిందని పేర్కొన్నారు.గురుకులాల్లో చదువు తున్న విద్యార్థులకు ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ హాస్టల్ లలో బలమైన ఆహారాన్ని అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత నెల కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. రాష్ట్రంలో ఒక పండుగ వాతావరణంలో కామన్ డైట్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, మన ఇంట్లో పిల్లలకు ఏ విధంగా ఆహారం అందిస్తున్నామో ప్రజా ప్రభుత్వంలో గురుకులల్లో పిల్లలకు నాణ్యమైన ఆహారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పిల్లలు దాగివున్న ప్రతిభను గుర్తించి వారిని ఉన్నత శిఖరాలు అధిరోహించేలా ప్రోత్సాహం అందించాలని కోరారు. రాష్ట్రంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తుందన్నారు. ప్రభుత్వం విద్యావ్యవస్థలో ఎన్నో మార్పులు తేవడం జరిగిందని, గుణత్మకమైన విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. త్వరలోనే 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వంలో గురుకులాల్లోని పిల్లలను తమ ఇంటి పిల్లలుగా భావించి వారికి పౌస్టికారమైన ఆహారం, నాణ్యమైన భోజనం అందచేయడం జరుగుతుందని వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కామన్ మెనూ ప్రకారం నాణ్యమైన ఆహరం అందించాలని



ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు 200 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచామని వెల్లడించారు. గతంలో మూడు నుంచి ఏడవ తరగతి వరకు రూ. 950 డైట్ చార్జీలు ఉండగా, నేడు రూ. 1330గా, 8 నుంచి 10 వ తరగతి వరకు రూ. 1100 ఉండగా నేడు రూ.1540, ఇంటర్ నుండి పీజీ వరకు రూ. 1500 ఉండగా నేడు రూ. 2100 ప్రభుత్వం పెంచిందని తెలిపారు. గతంలో ఉన్న కాస్మోటిక్ చార్జీలను మూడు నుంచి ఏడవ తరగతి వరకు కాస్మోటిక్ చార్జీలు 55 ఉండగా నేడు 175గా, 8 నుండి 10 వ తరగతి వరకు 75 ఉండగా నేడు 275 కు పెంచడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఆరోగ్యంగా ఉంటేనే సమర్థవంతంగా విధులు నిర్వహిస్తాం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

-నిత్యం
యోగా సాధనతో
ఆరోగ్యంపై పట్టుసాధించవచ్చు
-జిల్లా ఎస్పీ అఖిల్

నిరంతరం విధులు నిర్వహించే పోలీసులు నిత్యం యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టుసాధిం చవచ్చని, నిత్యజీవితంలో యోగ ఒక అలవాటుగా మార్చు కోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్ అధికారులకు,సిబ్బందికి పిలుపు నిచ్చారు. శనివారం రోజున ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయంలో యోగా కార్యాక్రమాన్ని నిర్వహించి యోగా నిపుణులచే పోలీస్ అధికారులకు,సిబ్బందికి యోగాలో శిక్షణనిచ్చారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమని, సిబ్బ ంది,అధికారులు ఆరోగ్యం పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసు కోవాలని అన్నారు. పోలీసు దినచర్య, జీవన విధానం మిగతావారితో పూర్తి భిన్నంగా ఉంటుందని, ఇందుకుగానూ మన ఆరోగ్య పరిరక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకొనక తప్పదని అన్నారు.ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక,వ్యాయామం,యోగ వంటివి మన దినచర్యలో భాగం చేసుకోవాలని. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా



విస్తరిస్తున్నాయని వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని అన్నారు.ఈ కార్యక్రమములో అదనపు ఎస్పీ చంద్రయ్య,డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, సి.ఐ లు మొగిలి,మధుకర్, శ్రీనివాస్,ఎస్.ఐ లు ఆర్.ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# కేటీఆర్ చిల్లర రాజకీయాలు మానుకో

**కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

సిరిసిల్ల నియోజకవర్గంలో కేటీఆర్ తోకచుక్కల వస్తు వెళ్తున్నాడని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి అన్నారు. కేటీఆర్ చిల్లర రాజకీయాలు మానుకొని ప్రజలకు సమస్యలు పరిష్కరించాలని హితవు పలుకారు. శనివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజ లకు అందుబాటులో లే కుండా హైదరాబాదులో ఉంటూ తోకచుక్కల నియోజకవర్గం లో వస్తూ వెళ్తున్నాడని అన్నారు.




ఎన్నికల్లో ఓడిన ప్రజల సంక్షేమం కోసమే ప్రజల వెంట ఉంటున్నానని అన్నారు. తప్పు జరిగితే విచారణ చేయించుకోవాలని అనాలి కాని ఎదురుదాడి చేయడం జరుగుతుందన్నారు. లాలీపాప్ రాజకీయాలను కేటీఆర్ చేస్తుందని అన్నారు. అధికారం పోయిన తర్వాత కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడడం జరుగుతుందని అన్నారు. మతిభ్రమించిన కేటీఆర్ ను ఆసుపత్రిలో చూపించాలంటే నేను చూపిస్తాను అని అన్నారు. తెలంగాణ లోని జిల్లాలలో తెలం గాణ పార్టీ భవన్ ఎలా కట్టడం జరిగిందన్నారు. జిల్లాలో ఇసుక ,గొర్ల ,ట్రాక్టర్, చేపల, కుంభ కోణాలు జరిగాయని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్య నారా యణ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూ ప, మహిళా అధ్యక్షురాలు కాముని వనిత, తంగ ళ్ళపల్లి మండల అధ్యక్షుడు ప్రవీణ్, నాయకులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన చల్మెడ

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కు వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు శుక్రవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర సందర్భంగా సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి మాజీ మంత్రి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ ను కలిసిన చల్మెడ పూల మొక్క అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో మాజీ మంత్రి కేటీఆర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన నాయకులు కార్యకర్తలు కేటీఆర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూనే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని కేటీఆర్ కార్యకర్తలకు ఉద్బోధించారు

# తెలంగాణాను క్రీడలకు హబ్‌గా మారుస్తాం

**-రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మంత్రి శ్రీధర్ బాబు**

మంథని ప్రభాతవార్త:



తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికను బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు పుల్లెల గోపిచంద్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్య క్షుడిని రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు పుల్లల గోపీచంద్ శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఒక క్రీడాకారుడిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. తెలంగాణను క్రీడలకు హబ్ గా మార్చాలని కంకణం కట్టుకున్నారన్నారనీ ఆయన అన్నారు. దక్షిణ కొరియాలోని ఒక చిన్న స్పోర్ట్స్ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు ఇటీవల జరిగిన ప్యారిస్ ఒలింపిక్స్ లో 37 పతకాలు సాధించారనీ ఈ స్ఫూర్తితోనే తెలంగాణలోనూ స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించబోతున్నా మన్నారు. అకడమిక్స్, గేమ్స్ ను మిళితం చేస్తూ విద్యార్థి వ్యక్తిత్వాన్ని ఉన్నతంగా తీర్చి దిద్దుతూ.. ప్రతిభను వెలికితీసేందుకు స్పోర్ట్స్ పాలసీకి రూపకల్పన చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా విద్యావేత్తలు, ప్రముఖ క్రీడాకారులను భాగస్వామ్యం చేస్తున్నామని అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటాలన్నదే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు తెలంగాణలో ప్రతిభకు కొదవ లేదు. క్రీడల్లో సత్తా చాటుతూ గ్రామీణ ప్రాంతాలకే పరిమితమైన క్రీడాకారులను వెలుగులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాల్లో స్పోర్ట్స్ యూనివర్సిటీ అనుబంధ కేంద్రాలు, స్పోర్ట్స్ హబ్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనూ అకడమిక్, స్పోర్ట్స్ కు సంబంధించిన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు.పేదలు, ధనికుల మధ్య తారతమ్యాలు లేకుండా సమ్మిళిత వృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంద్థి అని వివరించారు. ‘కొత్త పాఠశాలలకు అనుమతులిచ్చే ప్రక్రియలో మార్పులు తేబోతున్నానం. పాఠశాల ఆవరణలో మైదానం ఉంటేనే పర్మిషన్ ఇస్తాం. అందరూ కలిస్తేనే క్రీడలను అభివృద్ధి చేయగలం. ప్రభుత్వం తరఫున క్రీడాకారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఒలంపిక్ సంఘం, ఇతర సంఘాలు, అకాడమీలను కలుపుకుని ముందుకు వెళ్తాం్థ అని పేర్కొన్నారు. క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని జాతీయ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు పుల్లెల గోపిచంద్ పేర్కొన్నారు. ‘ప్రభుత్వం సహకరిస్తేనే క్రీడలు అభివృద్ధి చెందుతాయి. ఈ విషయంలో రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం. స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ పాలసీ తీసుకురావడం నిజంగా గొప్ప ప్రయత్నం్థ అని పేర్కొన్నారు. ఈ నెల 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఆలిండియా జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్(అండర్ - 19 ఇయర్స్) ను గచ్చిబౌలీలోని గోపిచంద్ అకాడ